నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 2 అక్టోబరు 2024 | పేజీలు 8

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



## పింఛన్ పంపిణీని అడ్డం పెట్టుకుని ప్రాణాలు తీసిన ఘనత జగన్‌ది

## పెన్షన్ పంపిణీలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్

## పింఛన్ల పంపిణీలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాలోని జే పంగలూరులో మంగళవారం మంత్రి పర్యటించారు. స్థానికంగా ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మంత్రి పింఛన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ప్రతి నెలా సరిగ్గా ఒకటో తేదీన పింఛన్లు లబ్ధిదారుని ఇంటికెళ్లి అందజేస్తున్నామని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీని అడ్డం పెట్టుకుని వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలని చూసినట్లు తెలిపారు. పింఛన్ పంపిణీ పేరుతో వృద్ధులను సచివాలయాల చుట్టూ తిప్పి వారి ప్రాణాలు తీశారని ఆరోపించారు. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కేవలం సచివాలయ సిబ్బంది ద్వారా ఒక్కరోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గా ఉండి జగన్ రెడ్డి పింఛన్ వెయ్యి రూపాయిలు పెంచాలంటే ఐదేళ్లు పట్టిందని, అదే చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే వెయ్యి రూపాయిలు పెంచి లబ్ధిదారులకు అందించారని గుర్తు చేశారు. పింఛను పంపిణీ కార్యక్రమం అనంతరం జే పంగలూరు లోని ఎంపీడీఓ ఆఫీసులో ప్రజావేదిక నిర్వహించారు. స్థానికంగా ఉండే

మిగతా 3లో



# పండుగలా పింఛన్ల పంపిణీ

## ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎన్నికల హామీలను అమలు చేస్తూ చంద్రబాబు సుపరిపాలన

## ఫించన్లు పంపిణీ చేసిన మంత్రి డోల బాలవీరాంజనేయ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్ : సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవంగా జీవించాలన్న లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇంతకుముందు 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4 వేలకు పెంచి ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం కొండపి నియోజక వర్గం, టంగుటూరు మండలంలోని సురారెడ్డిపాలెం, వల్లూరు పంచాయతీ పరిధిలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు

మిగతా 3లో

# భూముల ఫ్రీహోల్డింగ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

## 'మీకోసం' అర్జీలను నిర్ణీత గడువులో పరిష్కరించాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాతో కలసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం తదితర






అంశాలపై సమీక్షించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. భూముల ఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీల రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో

మిగతా 3లో



## మంత్రి లోకేష్‌ను కలసిన ఎంపి మాగుంట, రాఘవరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కుమారుడు మాగుంట రాఘవరెడ్డిలు మర్యాదపూర్వంగా కలిశారు. గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యల, పలు అభివృద్ధి పనుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## ఆయకట్టు చివరి భూములకు నీరందించాల్సి బాధ్యత అధికారులదే

### అయిదో నీటిపారుదల సలహామండలి సమావేశంలో కలెక్టర్ జె.వెంకటమురళి

3 లో...

### పంటలకు పుష్కలంగా నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి





## మంత్రి లోకేష్‌ను కలసిన నూకసాని, కుమారుడు శ్రీహర్ష

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని ఉండవల్లిలోని వారి నివాసంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజి వారి కుమారుడు శ్రీ హర్షలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పర్యాటక రంగానికి సంబంధించి పలు విషయాలపై చర్చించుకున్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన వారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు పాల్గొని పింఛన్లను అందజేశారు. ప్రతి నెల ఒకటో తేదీని పింఛన్లను 98 శాతం పైగా అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ పి.గ్లోరియా, డిపిఓ రవికుమార్, ఎం.ఆర్.ఓ.వెంకటరత్నం, ఎండిఓ శ్రీనివాసరావు,జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏమినేని శంకర్, మాడసాని బాలాజి, నల్లమోతు వారి పాలెం టీడీపీ పార్టీ నాయకులు మాడ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో సూరేపల్లి విద్యార్థిని ద్వితీయ స్థానం కైవశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాపట్లజిల్లా స్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలో భట్టిప్రోలు మండలంలోని సూరేపల్లి వీ పి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిబొట్ల శ్రీనివాస శర్మ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో 'సేవ్ ద గరల్ చైల్డ్' అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శనగపల్లి నవ్య పాల్గొని ద్వితీయ స్థానం సాధించిందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నవ్య ను ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎక్సైజ్ స్టేషన్ సీఐగా శ్రీరామ్‌ప్రసాద్



నగరం, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ నూతన సిఐగా శ్రీరామ్‌ప్రసాద్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నరసరావుపేట స్టేషన్‌లో సిఐగా పనిచేస్తూ సాధారణ బదలీల్లో భాగంగా నగరం వచ్చారు. శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ విధానాన్ని తూ.చ. తప్పకుండా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల పరిధిలో ఎక్కడైనా అక్రమంగా నాటుసారాయి, మద్యం విక్రయాలు నిర్వహిస్తే అలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు గైకొంటామన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు




నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొల గించి శుభ్రపర్చారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, అకడ మిక్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎంవి శివయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# 99.09% ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ పూర్తి

బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పక్కాగా ఉండాలని ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈఓ వివేక్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం జరిగింది. కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి నిర్దేశించిన గడువులోగా కార్యక్రమాలన్నిటిని పూర్తి చేయాలని వివరించారు.ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ బాపట్ల జిల్లాలో 99.09% పూర్తయిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు తెలిపారు. జాబితాలో సవరణల కొరకు 12,526 దరఖాస్తులు ఇప్పటివరకు అందాయి. 6,327 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వారంలోగా పరిష్కరిస్తామని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. అభ్యంతరాలపై 6,439 దరఖాస్తులు రాగా, 5,820 పరిష్కరించామని, మిగిలినవి రెండు రోజుల్లో విచారిస్తామన్నారు. 6,408 మంది బాపట్ల జిల్లాలో మృతి



చెందినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం 5,441 మంది మృతుల వివరాలను పూర్తి స్థాయిలో విచారించామన్నారు. మిగిలినవి త్వరలో పరిశీలిస్తామన్నారు. పర్చూరు ఎలక్టోరల్ అధికారిగా చంద్రశేఖర్ నియమితులైనందున దరఖాస్తుల విచారణకు లాగిన్ అనుమతులు ఇవ్వాలని కోరారు.వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, ఏఈఆర్ ఓ లు, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: డబ్బులు ఎవ్వరికీ ఊరికే రావు - మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దు, అపరిచిత వెబ్ సైట్స్, apk ఫైల్స్ క్లిక్ చెయ్యవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాల గురించి ఎస్పీ మంగళవారం ప్రజలకు వివరించారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు గురించి అవగాహన కలిగి ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చునన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయడం ద్వారా (లేదా) https://cybercrime.gov.in అను వెబ్ సైట్స్ ద్వారా పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్ము చాలా వరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కొత్త వ్యకులు,



నంబర్ల నుండి వచ్చే వెబ్ సైట్స్ లింకులు, ఏపీకే ఫైల్స్ తెరవవద్దన్నారు. వేలల్లో పెట్టుబడులు, లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. ఇటీవల www.iasindia88.com వంటి అనేక iasindia అను వెబ్ సైట్స్ లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపో యినట్లు సైబర్ పోర్టల్ ద్వారా పిర్యాదులు వచ్చాయన్నారు. వీరు మొదట ఉచితంగా చిన్న చిన్న టాస్క్ లు నిర్వహించి గెలిచిన సొమ్ము ఖాతాలలో జమ చేస్తారని, ఆ తరువాత తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెట్టించి రెండింతలు/మూడింతలు అధిక ఆదాయం ఇచ్చి ఆశచూపుతారన్నారు.

# వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం పోటీల విజేతల ప్రకటన

బాపట్ల, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ వారిచే జిల్లా స్థాయిలో బాపట్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సేవ్ ద గర్ల్ చైల్డ్ అనే అంశంపై వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనము విభాగాలలో పోటీలు బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. వ్యాసరచనలో నగరం మండలం ఏ జడ్పీహెచ్ఎస్ ఉల్లిపాలెం కు చెందిన కేఎల్ సింధూర ప్రథమ స్థానాన్ని, జె పంగులూరు మండలం జడ్పీహెచ్ స్కూల్ బూదవాడకు చెందిన జీ వి ఫణి సాయి ప్రజ్ఞ ద్వితీయ స్థానాన్ని, చీరాల మండలం ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన కే తేజశ్రీ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. డిబేట్ నందు జె పంగులూరు మం డలం జిల్లా పరిషత్ హై స్కూల్ చందలూరు కు చెందిన సిహెచ్ గాయత్రి ప్రథమ స్థానాన్ని, భట్టిప్రోలు మండలం వీ పి అండ్ జి ఎస్ ఎం హై స్కూల్ సూరేపల్లి కు చెందిన ఎస్ నవ్య ద్వితీయ స్థానాన్ని,నగరం మండలం ఏ జడ్పిహెచ్ఎస్ ఉల్లిపాలెం కు చెందిన జి కవిత తృతీయ స్థానాన్ని సాధించారు.




చిత్రలేఖనం పోటీలలో బాపట్ల సరస్వతి మెమోరియల్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎస్ కే జాహురా ప్రథమ స్థానాన్ని,చీరాల మండలం ఈపురుపాలెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వి.మణిచందన ద్వితీయ స్థానాన్ని, చెరుకుపల్లి మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ గుళ్ళపల్లి కి చెందిన. డి బ్రహ్మ రెడ్డి తృతీయ స్థానాన్ని కవసం చేసుకున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ మీడియా ఆఫీసర్ టీ మరియమ్మ సందర్శించినారు. పోటీల్లో విజేతలైన విద్యార్థును బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కే. నారాయణరావు అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పర్యవేక్షించడం జరిగింది.

# బాపట్ల ది అద్భుతమైన పాత్ర

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్ర అవతరణలో బాపట్ల అద్భుతమైన పాత్రను పోషించింది. ఆంధ్రోద్యమం బాపట్లలోనే పురుడు పోసుకుంది. ఆంధ్రుల స్వరాష్ట్ర వాంఛకు ఇక్కడే బీజం పడింది. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికింది. తెలుగువారి ఐక్యతకు అది వూతమిచ్చింది. టౌన్ హాల్ లో జరిగిన మహాసభలు భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు శ్రీకారం చుట్టాయి.. ఈ విధంగా బాపట్ల సభలు ఆంధ్రరాష్ట్ర అవతరణకు పునాదిగా నిలిచాయి. అంధ్ర విశ్వ విద్యాలయ స్థాపనకు కూడా ఇక్కడే బీజం పడింది. బాపట్ల కవులు రాష్ట్ర ప్రజలను జాగృతం చేశారు. నాలుగు దశాబ్దాల ఉద్యమం అనంతరం అమరజీవి పొట్టి శ్రీరా ములు ఆత్మార్పణంతో ఆంధ్ర రాష్ట్రం సిద్ధించింది. టౌన్ హాల్‌లో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



మా తెలుగు తల్లి గీతాన్ని ఆలపించారు. అడిషనల్ ఎస్ పి టి వి విఠలేశ్వర్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ వి రమణారావు, అధ్యాపకులు కలాం, పౌర సమాఖ్య నాయకులు కె విజయకుమార్, రమణ కుమార్, నాయకు లు యు వి రామారావు, గుండ్రెడ్డి సత్యనారాయణ, రచ యిత్రి చిల్లర భవానీ దేవి, మానం అప్పారావు,ఎడ్ల సత్యవతి ,కరణం రవీంద్ర, సత్యనారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధినాయకుడికి మద్దతు తెలిపిన నామన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండుబొట్లపాలెం లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమలలో శ్రీవారి లడ్డు విషయంలో జరిగిన అపరాధానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్షను పల్లె పల్లెకు తీసుకు వెళుతూ, వెంకటేశ్వర స్వామి ఆలయంలో అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. గంటా నాగమల్లేశ్వరరావు, విష్ణు మొలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, చిల్ల సత్యనారాయణ, రత్న కుమార్, నామన శ్యామ్, గ్రామ ప్రజలు జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన బాష



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం గ్రామపంచాయతీలోని ఎంవీరా జుపాలెం గ్రామంలో వృద్ధులకు పెన్షన్ లను మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష పంపిణీ చేశారు.ఒకటో తేదినే 98 శాతం పెన్షన్లు ను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి పంపిణీ చేయడం తెలు గుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిందని కొనియాడారు.కార్యక్రమంలో విఆర్ఓ సాంబశివరావు, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ కు చింతాయపాలెం విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్. గుంటూరు ఇండియన్ షూటింగ్ఆకాడమిలో స్కూ ల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన సెలక్షన్స్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతాయపాలెం విద్యార్థులు పిట్టు చిన్నఅయ్యప్ప రెడ్డి 9వ తరగతి అండర్-14 బాలుర విభాగంలో ఓపెన్ సైట్ షూటింగ్ లో ప్రథమ స్థానం ,దిడ్లు బాల మణికంఠ రెడ్డి 9 వ తరగతి అం డర్-17 బాలుర విభాగంలో ఓపెన్ సైట్ షూటింగ్‌లో గోల్డ్ మెడల్ సాదించారు. వీరు 68వ రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలు ఈనెల 18 నుంచి 20 వరకు రాజమండ్రిలో జరిగే పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటరాజు, పిడి ఎం.గోపి తెలియజెశారు. విద్యార్థుల ను ఉపాధ్యాయులు, ఉపాద్యాయేతర సిబ్బంది, గ్రామ పెద్దలు అభినందించారు.

## లబ్ధిదారులకు పెన్షన్ అందించిన పురపాలక కమిషనర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని భీమావారి పాలెం, 17వ వార్డు వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర 2024 అక్టోబర్ మాసమునకు సంబంధించిన ఎన్టీఆర్ భద్రతా భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వి.నిర్మల్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లు త్వరితగతిన లబ్ధిదారులకు అందజేయాలని సిబ్బందికి సూచించారు. శీలం శ్రీనివాసరావు, సచివాలయ ఏఎన్ఎం, ఏ ఈ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అన గాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు సోదరుడు శివ ప్రసాద్ సారధ్యంలో మంగళవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో ఉన్న నాలుగు సచివాల యాల పరిధిలో అర్హులకు మంగళవారం వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. టిడిపి సీనియర్ నాయకులు నాయుడు గోపి, పీత



సాయిబాబు, లంకె మీరయ్య, నవీన్, నాయుడు భాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను అదుకోవటమే కూటమి లక్ష్యం

## వెంకటరెడ్డి కుటుంబానికి రూ.7 లక్షలు అందజేసిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: రైతు పక్ష పాతి చంద్రబాబు అని, అన్నదాతలకు సహాయ సహకారాలు అందించుటకు కూటమి ప్రభుత్వం ముందుంటుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలోని రోడ్‌లోని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద దర్శి నగర పంచాయతీ పరిధిలోని శివరాజనగర్‌కు చెందిన రైతు పులి వెంకట్‌రెడ్డి అనే రైతు గతం లో అప్పుల బాధతో చనిపోగా 7 లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వం తరుపున డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేతుల మీదుగా పులి వెంకట్ రెడ్డి భార్య పులి సుబ్బరత్తమ్మ, వారి కుటుంబ సభ్యులకు గొట్టిపాటి లక్ష్మి అందజేశారు. మాది రైతు పక్షపాతి ప్రభుత్వం రైతులను ఆదుకుంటాం




అన్నారు.గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా దగా చేసిందని సాగుపై కనీస శ్రద్ధ చూపలేదు నీటి విడుదలలో నిర్లక్ష్యం వహించారు. ఎరువులు పురుగు మందులు విత్తనాలు సకాలంలో అందించలేదు. ముఖ్యంగా ధాన్యం రైతు భరోసా కేంద్రాల ద్వారా వైసిపి పార్టీ నాయకులు కొందరు కొనుగోలు చేసి సరైన ధర ఇవ్వకుండా దగా చేశారు అంతేకాక ప్రభుత్వం కూడా రైతులకు ధాన్యం నిధులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నెలరోజులకే రైతులకు బకాయి పడ్డ ధాన్యం నిధులను విడుదల చేసి రైతు ప్రభుత్వంగా నిరూపించారన్నారు. ప్రస్తుతం సాగుపై దృష్టి సారించారు పొలం పోదాం పంటలను కాపాడదాం అనే కార్యక్రమంలో ద్వారా ప్రజాప్రతినిధులను అధికారులను పొలాలకు పంపించి సకాలంలో విత్తనాలు పురుగుమందులు ఎరువులు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపట్టారు. ఆర్థిక సంక్షోభంలో సైతం రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వెనకాడడం లేదని, పులి వెంకట్ రెడ్డి అనే రైతు అప్పుల బాధతో చనిపోతే వెంటనే నిధులను విడుదల చేయించి ఈ రైతు కుటుంబాన్ని ఆదుకున్నాముఅన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా రైతు పక్షపాతి ప్రభుత్వంగా మన ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీ బాలాజీనాయక్, ఏఓ బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూముల ఫ్రీహోల్డింగ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో జరుగుచున్న భూములఫ్రీ హెూల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సంధర్భంగా కలెక్టర్ ఫ్రీ హెూల్డింగ్ కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని పురోగతిని వివరించారు. పరిశీలన కోసం మండలాల వారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ బాలంజనే యులు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.



# ఆయకట్టు చివరి భూములకు నీరందించాలి

**అయిదో నీటిపారుదల సలహామండలి సమావేశంలో కలెక్టర్ జె.వెంకటమురళి - పంటలకు పుష్కలంగా నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి**

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. 5వ నీటిపారుదల సలహామండలి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కృష్ణా పశ్చిమ డెల్టా, సాగర్ కాల్వల కింద ఉన్న భూములు సస్యశ్యామలంగా పంటలు పండడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. శ్రీశైలంలో 197 టీఎంసీలు, సాగర్‌లో నీరు ఉందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో బాపట్ల జిల్లాలోని 3,79,997 ఎకరాలకు 45.97 టీఎంసీల నీరు అవసరం అవుతుందన్నారు. ఇప్పటికే 18 టీఎంసీల నీరు విడుదలైందన్నారు. ఏప్రిల్ నెల వరకు మరో 28.21 టీఎంసీల నీరు కావాలంటూ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా విడుదలవుతున్నప్పటికి దిగువ ప్రాంతాలకు నీరు చేరడం లేదన్నారు. సాగు నీటి కాల్వల మరమ్మతు, పూడికతీత, తూటికాడ తొలగింపు పనులను అధికారులు శరవేగంగా చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాల్వలు దెబ్బ తినడంతో తాత్కాలిక పునరుద్ధరణ పనులకు అధికారికంగా ఆమోదించామన్నారు. ఎన్నెస్పీ కాల్వలకు అత్యవసరంగా రూ.2.07 కోట్ల నిధులతో 48 పనులు చేపట్టామన్నారు. పశ్చిమ



డెల్టా కింద మరికొన్ని పనుల కొరకు రూ.9.48కోట్లు నిధులు విడుదల య్యాయన్నారు. రైతుల సంక్షేమం కొరకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18వ మైలు వద్ద 800 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదల కావడంపై ఆరా తీశారు. నీటి విడుదల సామర్థ్యం పెరిగేలా కృషి చేయాలన్నారు. లస్కర్లు లేనందున దిగువ ప్రాంతాలలోని ఆయకట్టు భూములకు నీరు చేరడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ 128 లస్కర్ పోస్టులలో కనీసం కొన్నిటిని సచివాలయాల సిబ్బంది ద్వారా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి తీరువా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన సొమ్ముతో లస్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కృష్ణా పశ్చిమ డెల్టా కింద కారంచేడు మండలంలోని 19,797 ఎకరాలకు సాగునీరు ఇస్తున్నప్పటికీ అధికారికంగా నమోదు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆయకట్టు భూముల స్థిరీకరణ ప్రకటన ప్రక్రియ చేపట్టాలన్నారు. గుండ్లకమ్మ నది జలాశయంపై 9 గేట్లు కొత్తగా ఏర్పాటు చేశామని, మిగిలినవి నవంబర్ లోపు ఏర్పాటు చేస్తామని ఇంజనీర్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్వర్ణ లాకల వద్ద నిలిచిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నీటి సంఘాల ఎన్నికలు చట్టబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పంట కాల్వలు పటిష్టంతో గట్లు బలోపేతం చేయాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కాల్వలలో పూడికతీత, చెట్లు, తూటి కాడ తొలగించాల న్నారు. కృష్ణానది పశ్చిమ డెల్టా కింద బాపట్ల నియోజకవర్గంలోని దిగువ ప్రాంతాలకు సాగు నీరు అందడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జల వనరుల శాఖ ఎస్ఈ అభూతలీమ్, ఈఇలు వెంకటరత్నం మురళీకృష్ణ, డిఈ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా పింఛన్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి** మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో, పట్టణాల్లో పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఇంతకుముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4వే రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7వేల రూపాయలు పెన్షన్ జులై నెలలో ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. 1వ తేదీన ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచామని, అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్‌ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 4 వేలకు పెంచి, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ అరియర్స్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించామన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక పెన్షన్ మొత్తాన్ని ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 88 వేల 144 మందికి ఈ రోజు 122 కోట్ల 64 లక్షల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొండపి నియోజక వర్గంలో 42,948 మందికి 18.09 కోట్ల రూపాయలు, టంగుటూరు మండలంలో 9,421 మందికి 3.96 కోట్లు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు తెలిపారు. సూరారెడ్డిపాలెం పంచాయతీలో 426 మందికి 17.42 లక్షలు, వల్లూరు పంచాయతీ పరిధిలో 322 మందికి 13.90 లక్షలు రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక, ఎంపిడిఓ రత్నజ్యోతి, సూరారెడ్డిపాలెం సర్పంచ్ నర్రా శైలుషా సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**మొదటి పేజీ తరువాయి** సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయం మంత్రి గొట్టిపాటి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న ఓ కాలనీ లో నిధులు లేక సిమెంట్ రోడ్డు ఆగిపోయిందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే రూ.30 లక్షలు విడుదల చేయించారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పీఎం కుసుమ్ పథకంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడారు. ఈ పథకాన్ని గ్రామాల్లోని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందనున్నట్లు తెలిపారు. వ్యవసాయేతర భూముల్లో సోలార్ ప్లాంట్ ను పెట్టి మూడు నుంచి 5 మెగా వాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్ ను వ్యవసాయ కనెక్షన్లకు ఉపయోగించి, అనంతరం స్థానికంగా ఉండే సబ్ స్టేషన్ ద్వారా గ్రిడ్ కు కనెక్ట్ చేసే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. దీనితో పాటు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వీటి ద్వారా కూడా 3కేవీ విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా భవిష్యత్తు అవసరాలు తీర్చుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, పంగులూరు తాసిల్దార్ డి. నాగరాజారావు, ఎంపీడీవో బి. రామాంజనేయులు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మాజీ జెడ్పీటిసి లు కర్రి వెంకట సుబ్బారావు, బాచిన చెంచు ప్రసాద్, తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బొరెడ్డి ఓబుల్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం ఆదిశేకర్, గుదిబండ్ల ఆదిరెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, మురకొండ సుబ్బారావు, జాగర్లమూడి భాను ప్రకాష్, జకరయ్య, గరిమిడి జగన్మోహన్ రెడ్డి, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, దాసరి హనుమంతరావు గౌడ్, నియోజవర్గ తెలుగుదేశం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, బయట మంజులూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, నార్ని శ్రీకాంత్, పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే విజయ్ కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మంగమూరులో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్ పంపిణీ చేశారు. ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో భాగంగా వెయ్యి రూపాయలను పెంచి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా పలు వర్గాల మన్ననలను పొందారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతల పాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మంగమూరు టిడిపి అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచి రంపతోటి అంకా రావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కంకణాల గోపి, టిడిపి నాయకులు నల్లూరి నారాయణరావు, కొండ సింగు రాజు, పి.బుజ్జి, వలేటి రవి, శ్రీనివాసరావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధి లోని పలు గ్రామాలలో అధికారులతో కలిసి లబ్ధిదారుల కు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెం కటేశ్వర్లు (బిల్డర్), యిర్రి కోటిరెడ్డి, గొడుగులూరి కిరణ్, మండ్లా రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర టిఎన్టి యుసి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, మైనార్టీ టిడిపి నాయకులు షేక్ మంజూరు, సెక్రెటరీ మోహన్ రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ కొర్ర లక్ష్మి నాయక్, తదితరులు పాల్గొని లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలో పెన్షన్ పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారని, పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా: మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పంగులూరులోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు డీఏపీ ఎరువు తగినంతగా అందుబాటులో లేదని, అందువలన ఇబ్బంది పడుతున్నామని మంత్రి కి తెలిపారు. మంత్రి గొట్టిపాటి వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డిని పిలిచి,డి.ఏ.పి. కొరత ఏర్పడటానికి కారణం ఏమిటి అని అడిగారు. 13 వందల రూపాయలు మించి డి.ఏ.పీ ని అమ్మటానికి లేదని నిబంధన పెట్టడంతో, బయట షాపులు వాళ్ళు తీసుకురావడం లేదని, అందువలన రైతులు అవసరాలకు తగినంతగా దొరకడం లేదని చెప్పారు. వెంటనే వ్యవసాయ శాఖ జిల్లా స్థాయి అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడి వెంటనే డి ఏ పి కొరత లేకుండా చూడాలని చెప్పారు. పొగాకు నాట్ల సీజను ప్రారంభమైందని, సాగర్ నీరు రాకపోవడం వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని ,తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు



పూనాటి రామాంజనేయులు మంత్రి రవికుమార్ కు వివరించారు. సిబ్బంది ఇటీవల కాలంలో బదిలీ అయ్యారని,తగినంత సిబ్బంది లేకపోవడం వల్లనే ఇబ్బంది వస్తుందని చెప్పారు. మంత్రి రవికుమార్ జోక్యం చేసుకొని ఎన్ ఎస్ పి ఎస్ సి ని వెంటనే తనతో మాట్లాడమని ఆదేశించారు. గతంలో ఆగిపోయిన గృహ లబ్ధిదారులందరికీ బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ గ్రామానికి చెందిన రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కొప్పెరపాడు గ్రామానికి చెందిన రైతులు చెప్పటంతో, ముప్పవరం - పంగులూరు రోడ్డు మరీ అధ్వానంగా ఉందని, ప్రభుత్వం దగ్గర ప్రస్తుతం డబ్బులు లేకపోవడం వలన రోడ్ల నిర్మాణ పనులన్నీ ఆగిపోయాయని చెప్పారు. డబ్బులు రాగానే నియోజవర్గంలో బాగా లేని రోడ్లన్నిటిని నిర్మాణం చేయిస్తామని మంత్రి తెలిపారు. పశువుల షెడ్లు గురించి అలవలపాడు గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అడగటంతో , పంగులూరు మండలానికి ప్రస్తుతం కేవలం 27 షెడ్యూలు మాత్రమే వచ్చాయని, అందువలన అందరికీ ఇవ్వలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, పంగులూరు తాసిల్దార్ డి. నాగరాజా రావు, ఎంపీడీవో బి. రామాంజనేయులు, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి లుక్రి వెంకట సుబ్బారావు, బాచిన చెంచు ప్రసాద్, తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బొరెడ్డి ఓబుల్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, గుర్రం ఆదిశేకర్, గుడిబండ్ల ఆదిరెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, మురకొండ సుబ్బారావు, జాగర్లమూడి భాను ప్రకాష్, జకరయ్య, గరిమిడి జగన్మోహన్ రెడ్డి, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, దాసరి హనుమంత రావు గౌడ్, నియోజవర్గ తెలుగుదేశం ఎస్సీ సెల్ అధ్య క్షుడు వలపర్ల సుబ్బారావు, బయట మంజులూరు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, నార్ని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిబిడ్డ సంరక్షణే లక్ష్యం: కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: తల్లీబిడ్డ సంరక్షణలో ఎన్.ఎం.సి.యు, కే.ఎం.సీ. (కంగారు మదర్ కేర్) యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. దీనికోసం కనిగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, రాష్ట్రానికే ఇది ఒక మోడల్‌గా నిలుస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్.ఎం.సీ.యు, కే.ఎం.సీకి సంబంధించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (జీ.జీ.హెచ్)లో ప్రారంభించారు. మంచి సౌకర్యాలతో కూడిన వైద్యం తల్లీబిడ్డకు అందించాలన్న లక్ష్యంతో కనిగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. వసతులతో పాటు మంచి నైపుణ్యం, నిబద్ధత కలిగిన సిబ్బంది వల్ల మాత్రమే లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలు, శాస్త్రీయ పద్ధతుల ద్వారా సేవలు అందించాలని సూచించారు. ఇందులో స్టాఫ్ నర్స్‌ల పాత్ర అధికంగా వుంటుంది కాబట్టి వారి సామర్థ్యం పెంపు కోసం ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. రిసోర్స్ పర్సనులు ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ జరుగుతున్న తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. దుర్గా దేవి, చిన్న పిల్లల వైద్య విభాగాధిపతి డా.ఎలిజిబెత్, ఇతర నిపుణులు పాల్గొన్నారు.

**కే.ఎం.సీ. అంటే...?** తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా సహజ సిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి. కంగారు. ఇదే విధానాన్ని అమ లు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాం టి



ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచన తోనే ' కంగారు ' మోడల్ ను అమలు చేస్తారు. అప్పటి వరకు కడుపులో ఉండి ఈ లోకంలోకి వచ్చిన బిడ్డకీ, తల్లికీ ఇప్పుడు కూడా పరస్పరం శారీరక సంబంధం ఉండేలాగా బిడ్డను తన ఛాతి పైన సాధ్యమైనంత ఎక్కువ సమయం పడుకోపెట్టుకోవడం ద్వారా వెచ్చదనాన్ని, ప్రేమను తల్లి పంచడం, సరైన విధానంలో పా లు పట్టడం, పోషణ, శుభ్రత తదితర అంశాలపై అవ గాహన కల్పించడమే ఈ విధానం లక్ష్యం. ప్రసవ సమ యంలో తల్లిలో వచ్చే హార్మోన్ల మార్పులను తిరిగి యధాస్థితికి తీసుకురావడం పైనా వైద్యులు దృష్టి పెడతారు.

# రేగులచెలక రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు: తహాశీల్దార్

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో రైతులకు సంబంధించి రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నట్లు మండల తహాశీల్దార్ డి.మంజునాధరెడ్డి తెలిపారు. మంగళ వారం రేగులచెలక గ్రామంలో భూసమస్యలపై రెవె న్యూ గ్రామసభ జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, పలువురు రైతులు తమపంచాయితీ రెవెన్యూ పరిధిలోని కొందరు భూఆక్రమణదారులు ప్రభుత్వ పశువులబీడు భూము లను అక్రమించుకుని రెవెన్యూ అధికారులు సిబ్బంది సహకారంతో రికార్డులను తారుమారు చేసి ఇతర ప్రాం తాలకు



చెందినవారిపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన అధికారులు అప్పటి తహాశీల్దారును సస్పెండ్ చేసి రేగులచెలక రెవెన్యూ పరిధి వెబ్ ల్యాండ్ నిలుపుదల చేశారని వెంటనే కేవలం ఆక్రమణకు గురైన అన్యాక్రాంతం అయిన భూములను మినహాయించి మిగతా భూములకు వెబ్ ల్యాండ్ పునరుద్ధరణ చేయాలని సర్పంచ్, రైతులు తహాశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గ్రామంలో యస్సి, ఎస్టీ కాలనీలను పరిశీలించి సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని తహాశీల్దార్ స్థానికులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ మంజునాధరెడ్డి, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పదివేలు పోస్టుల బర్తీకి అనుమతులు ఇవ్వాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో రోజుకి సుమారు 35 లక్షలు మందికి పైబడి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని అందిస్తున్న ఏపియస్ ఆర్టిసిలో అన్నికేటగిరుల్లో పోస్టులలో బారీగా ఖాళీలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం హయాంలో ఖాళీలు బర్తికి ప్రభుత్వం నుండి అనుమతి ఇవ్వనందున ప్రస్తుతం అన్నికేటగిరుల పోస్టులలో సుమారు పదివేల పోస్టులకు పైబడే ఖాళీలు ఉన్నాయి.కావున ఆర్టీసిలో ఉన్న ఖాళీలను బర్తీచేసుకొనేందుకు ప్రభుత్వం నుండి అనుమతి ఇచ్చి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ (ఇ.యు)రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర రావు విజ్ఞప్తి చేసారు. మంగళవారం రేపల్లే వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో రేపల్లే డిపోలో పనిచేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ (ఎన్. ఎం.యూ.ఏ)కు చెందిన డిపోకార్యదర్శి డి.చిట్టిబాబు,తోపాటు పి.యస్.ఆర్.ఆంజనేయులు,కె.యస్.రావు, యం.రాజేష్ కుమార్,సిహెచ్ .శ్రీనివాసరావు ఆద్వర్యంలో సుమారు 60 మంది సభ్యులు పలిశెట్టి దామోదరరావు ఆద్వర్యంలో ఎంప్లాయీస్ యూనియన్ లో చేరుతున్న సందర్బంగా రేపల్లే డిపోకమిటి ఎంప్లాయీస్ యూనియన్ డిపో కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోన్న ఇ.యు రాష్ట్రఅధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ ఆర్టీసిలో రాత్రిపగలు 24/7 పద్దతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు విలీనం అనంతరం



ఇచ్చిన ఇ.హెచ్.యస్ ఆర్టీసి ఉద్యోగులకు ప్రయోజనకరంగా లేనందున విలీనంకు ముందున్న పాతపద్దతిలోనే రిఫరల్ ఆసుపత్రులద్వారా,రిటైర్డు ఎంప్లాయీస్ తో సహా అషదరికీ పాత పద్దతిలోనే వైద్యసౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలోఇ.యు రాష్ట్రసహాయ కార్యదర్శులు బి.టి.వల్లి, జి.యస్.నారాయణ, బాపట్ల జిల్లా అధ్యక్షులు పసుపులేటి చిరంజీవి,జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాసరావు,బాపట్ల జిల్లా ఏపిజేఏసి అమరావతి ఉమెన్ వింగు చైర్ పర్సన్ శ్రీమతి పి.రజని తో పాటు జోనల్ %ు% జిల్లా కమిటి నాయకులు రేపల్లేడిపో ఇ.యు అధ్యక్షులు కె.బ్రహ్మయ్య,కార్యదర్శి పి.కమలాకర్,సిసియస్ డేలిగేట్ యస్.శ్రీనివాసరావు తో పాటు,జోనల్ కమిటి నాయకులు కె.యస్.వి.ప్రసాధ్, బాపట్ల,చీరాల,అద్దంకి డిపో /గ్యారేజ్ అధ్యక్ష,కార్యదర్శులు అధికసంఖ్యలో ఇ.యు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల లో జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీమ్ అర్హులకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ్, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు హాస్పిటల్ సిబ్బంది , నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీకే సాధ్యం ఇంటింటికి పెన్షన్: మాడా



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకే సాధ్యం ఇంటింటికి పెన్షన్ అని యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు స్థానిక శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి పెన్షన్ అందించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ రవికుమార్, ఈ ఓ పి ఆర్ డి ఏలీషాబాబు,ఉపసర్పంచ్ ఆషా అశోక్ చక్రవర్తి.గ్రామ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి చిన్న,జనసేనా పార్టీ అధ్యక్షుడు గరిగంటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది , నర్రావుల బ్రమ్మయ్య, బీసాబత్తిన గోపి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనా : తోట సురేష్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూ స్: గ్రామీణ మహిళలకు కుటుంబ ఆర్థిక సుస్థిరత, నైపుణ్యముతో కూడిన ఉపాధికల్పన ద్వారా సాధ్య మని తెలియచేస్తూ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమములలో భాగముగా మంగళవారం పిల్లి ద్రాక్షవల్లి కి ఉచిత కుట్టు మిషన్ అందించారు ఏస్ 2 నీడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు. కుట్టు శిక్షణ లో 25 ఏళుఅపార అనుభవము ఉన్న శిక్షకురాలు కుండేటి శివకుమారి, ఔస్తాహికులు పాల్గొన్నారు. పుట్టిన ఊరిపై మక్కు వ సామాజిక భాధ్య తతో, సహాయార్థుల ఆర్థిక స్థితి, అవ సరాలను ప్రమాణికం గా పరిగణిస్తూ సేవా కార్యక్రమాల ను నిర్వహిస్తున్నామని సంస్థ డైరెక్టర్ సురేష్ బాబు తోట తెలియ జేశారు.

## జిల్లాస్థాయి సెలక్షన్స్‌కు పెసర్లంక విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సెలక్షన్స్ లో పాల్గొన్నబోతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ జి ఎఫ్ క్రీడలలో భట్టిప్రోలు మండల స్థాయిలో మరియు వేమూరు నియోజకవర్గ స్థాయిలో అండర్ 14,అండర్ 17 విభాగాలలో కబడ్డీ,ఖోఖో,అథ్లెటిక్స్‌లలో విజేతలుగా నిలిచారన్నారు. పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో సెలక్షన్స్‌లో పాల్గొనబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ షేక్ మహబూబ్ బాషా,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి వెంకట ప్రసాద్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉచిత ఇసుకను అందుబాటులోకి తేవాలి: ఏఐటీసీ



రేపల్లే, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐటిసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో గల ఏ ఐ టి యు సి కార్యాలయం నుండి నెహ్రూ విగ్రహం సెంటర్ మీదగా ఆర్డిఓ కార్యాలయం వరకు భవన నిర్మాణ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరారు. ఇసుక అందుబాటులో లేకపోవడం వలన రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు లక్షలాదిమంది ఉపాధి కోల్పోయారని అన్నారు. ఉచిత ఇసుక పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా భవన నిర్మాణ కార్మికుల స్కీములన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సహజ మరణం, యాక్సిడెంట్, కానుపు, పెళ్లి స్కీము, మొదలగు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న స్కీం లన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక అన్ లైన్ విధానములో అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ ఏరియా అధ్యక్షులు జి.శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, నాంచారయ్య, కాళిదాసు, పూర్ణచంద్రరావు, కోటేశ్వరరావు, మధు పాల్గొన్నారు.

# రేపటి నుండి దేవస్థానంలో శరన్నవరాత్ర మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి సహిత శ్రీ హేమ విరలేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల మూడవ తేదీ నుండి 27వ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమవుతున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సమాజ వ్యవస్థాపకులు అల్లం వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సప్తమి, అష్టమి,నవమి,దశమి రోజులలో సరస్వతీ పూజ,తొమ్మిది మంది బాలలకు కుమారీ పూజ,తొమ్మిదిమంది మహిళలకు సువాసినీ పూజ,శమీపూజ వరుసగా జరుగుతాయన్నారు. తనతోపాటు కె.వి.రామారావు మరియ తూనుగుంట్లఝాన్సీరాణిల పర్యవేక్షణలోబాలాత్రిపుర సుందరీ మహిళా సమాజంవారు, గాయత్రీ పరివార్ వారు సంయుక్తంగా ఈకార్య క్రమ నిర్వహణ చేస్తున్నా రని. ఎంత కష్టపడి పనిచేస్తున్నా తగిన ఫలితం దొరక్కపోతే, తల పెట్టిన పనులు పూర్తి అవకుండా ఇబ్బంది పెడుతున్నా, ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా,తరచు అనారోగ్యం బారిన పడుతున్నా, ఈ నవ రాత్రులలో దేవిని పూజించడం వల్ల ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,దుఃఖాలు తొలుగుతాయని, సంపద, శ్రేయ స్సు ఒనగూడతాయని ప్రజలు విశ్వశిస్తారని వెంకటేశ్వరావు పేర్కొన్నారు.

# హెల్మెట్ వినియోగం పై అవగాహన సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ ప్రధాన కూడలి లో హెల్మెట్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు డిఎస్పి రామాంజనేయులు, పట్టణ సీఐ అహ్మద్ జానీ, ఆర్టిఓ రంగారావు. డిఎస్పి రామాంజనేయులు ద్విచక్ర వాహన వినియోగదారులకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించి హెల్మెట్ ధరించిన వారిని పూలతో అభినందించారు.సిఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ హెల్మెట్ ధరించుట వలన మిమ్మల్ని మీరు రక్షించు కోవటమే కాకుండా మీ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారని అలాగే ఓవర్టేక్ చేసేటప్పుడు సిగ్నల్ లైటు ఇచ్చి నిదానముగా ఓవర్టేక్ చేయాలని తెలియజేశారు. ఆర్టీవో రంగారావు మాట్లాడుతూ హెల్మెట్ అనేది మొబైల్ ఫోన్ కి మనం వేసే స్క్రీన్ కార్డు వంటిదని కాబట్టి అందరూ హెల్మెట్ ధరించాలని అదే విధంగా ప్రతి ఒక్క వాహనదారుడు ఇన్సూరెన్స్ కట్టవలసింది గా తెలియజేశారు.

# వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 26వ తేదీన శ్రీ సత్యసాయి సేవా సంస్థల బాలవికాస్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు మంగళవారం బహుమతులు అందించారపాఠశాల ప్రధానోపా ధ్యాయులు చందలూరు రామకోటేశ్వరరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భగవంతుడు ఒక్కడే నా నిజమైన స్నేహితుడు" అనే అంశంపై 7,8,9,10 వ తరగతుల కు చెందిన తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారన్నారు.ఈ పోటీలలో 162 మంది విద్యార్థులు పాల్గొనగా విజేతలకు ఈరోజు బహుమతులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు, బాల వికాస్ సేవాదళ్ తూనుగుంట్ల శ్రీధర్, భట్టిప్రోలు బాల వికాస్ భజన మండలి కన్వీనర్ మానేపల్లి సుబ్బారావు,దివి రామకృష్ణ,బాల వికాస్ గురువులు ఎం శ్రీ సత్యరత్న,డి లక్ష్మీపార్వతి,సిహెచ్ లక్ష్మీప్రసన్న పాల్గొని విజేతలైన ఏ సుధశ్రీ,కే కావ్య,కే ప్రణీత సాయి, పి సుమంత్,జి రుయానా,పి హరిత,డి మహాలక్ష్మి లకు బహుమతులు అందించి, అభినందనలు తెలియజేశారు.

# మీ సంకల్పం నేటి మార్పుకు నాంది: కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బావపూరి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం ఎన్జీఓ హోమ్ లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పురపాలక కమిషనర్ వి. నిర్మల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మీ పట్టుదల నేటి యువతకు ఆదర్శం మీ సంకల్పం నేటి మార్పుకు నాంది రాష్ట్ర అభివృద్ధిలో మీ పాత్ర అభినందనీయమని వృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు అనంతరం ఎన్టీఆర్ అవార్డు గ్రహీత కె. ఎస్ టి. సాయి పాల్గొని మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 150 పడకలతో సౌకర్యవంతమైన వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని, డేకేర్ సెంటర్లు, రవాణా చార్జీల్లో రాయితీ, ప్రయాణంలో ప్రత్యేకించి సీట్లు కేటాయించాలని అన్నారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు జీ.వి.బ్రహ్మాం, కోటి సుబ్బారావు, దీవి. శ్రీనివా సమూర్తి, రావూరి నరసింహ వర్మ, పిఎస్ ఆనంద కుమార్ తదితరులను ఘనంగా మెమెంటాలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్ రెడ్డి, బొలగాని వెంక టేశ్వర్లు, శాంతా రామ్, సిద్దయ్య, బందా బాబు, పి.సి.సాయి బాబా, డాక్టర్ శ్రీనివాసులు, పి.చిన వీరరాఘవులు అమూల్యమైన సందేశం అందించారు.

## మాట నిలబెట్టుకొన్న ముఖ్యమంత్రి



కర్లపాలెం, మేజర్‌న్యూస్:ఎన్నికల హామీ ప్రకారం వృద్ధులకు ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఒకటో తేదీన ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో వృద్ధులకు పెన్షన్‌ను ఎంపీడీఓ శ్రీనివాసరావుతో కలసి గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెపాలెంలో పుస్తకాల పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల కృష్ణనది వరదల కారణంగా పలు ఇబ్బందులు ఎదుర్కొన్న భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామపంచాయతీ శివారు పల్లెపాలెం గ్రామంలోని విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేర మంగళవారం పుస్తకాలను పంపిణీ చేశారు. భట్టిప్రోలు ఎంఈఓ ఎన్ దేవరాజ్ మాట్లాడుతూ జిల్లా జడ్జి, గుం టూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై వి ఎస్ బి జి పార్థసారథి, గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి లీలావతి ఆదేశాల మేర,మండల న్యాయ సేవాధికార సంస్థచైర్మన్,రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరదల్లో పాఠ్య నోట్ పుస్తకాలను సర్వం కోల్పోయిన ఆ గ్రామ విద్యార్థులకు పంపిణీ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓలేరు గ్రామ సర్పంచ్ మేరుగ రంగారావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులుఎస్వీ నరసింహారావు గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలతో భయం పోతుంది



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించటం ద్వారా వేదిక భయం పోతుందని, మంచి వక్తలుగా తయారౌతారని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి చెందిందనే అంశంపై పోటీలు నిర్వహించామని, విద్యార్థులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్ర మం లో కళాశాల అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ అమ రేష్ రెడ్డి, ఉపాధ్యాయులు కె. సురేఖ, రాణి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయిని రామకృష్ణను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రము పంగులూరులో అనారోగ్యం తో ఇటీవలే గుండెకు ఆపరేషన్ చేయించుకున్న తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా నాయకుడు రాయిని రామకృష్ణను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం వారి స్వగ్రాహానికి వెళ్లి పరామర్శిం చారు. రామకృష్ణ ఆరోగ్యం గురించి వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్, బాలిన రామ సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావూరి రమేష్, నాయకులు జాగర్లమూడి సుబ్బారావు, మేడ సుబ్బారావు, గరిమిడి జగన్మోహన్రావు, బాచిన చౌదరి బాబు, రాయిని విశ్వేశ్వరరావు ఉన్నారు.

## మండలస్థాయి చెకుముకి పరీక్షలో చెన్నారెడ్డిపల్లి విద్యార్థులు ప్రతిభ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయిలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని తర్లుపాడు మండల కార్యదర్శి పి.కోటిమోహన్ తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన చెన్నారెడ్డిపల్లి విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాష్ట్ర కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, మండల జెవివి అధ్యక్షులు రాజగోపాల్ తెలియచేశారు. క్విజ్‌లో కూడా ప్రథమ స్థానం చెన్నారెడ్డిపల్లి, ద్వితీయ స్థానం తాడివారిపల్లి, తృతీయ స్థానం తర్లుపాడు ఉన్నత పాఠశాలలు సాధించారు. పోటీలలో పాల్గొన్న విద్యా ర్థులకు బహుమతులు సుబ్బారెడ్డి లైబ్రేరియన్, సాధన కళాశాల యాజ మాన్యం వారు సహకరించారు. కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సుధాకర్ బాబు, టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాన్ని, క్విజ్ పేపర్‌ను వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరణ చేసి, విద్యార్థులకు సైన్స్ పట్ల, సాంకేతిక విజ్ఞానం పట్ల అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు గాలెయ్య, రాజకుమార్, సంజీవ్ కుమార్, గోను శ్రీనువాసులు, వెంకట్రామిరెడ్డి, ఆనంద్, నాగేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, పలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ చేపట్టిన ధర్మదీక్షకు జనసేన నాయకుల సంఘీభావం



రాచర్ల, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ధర్మదీక్షకు సంఘీభావంగా రాచర్ల మండలం పాలకీడు పంచా యతీలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆకుపూజా కార్యక్రమం, 51 కొబ్బరికాయలు సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాచర్ల మండలం నాయకులు నాయుడు, తిరుమల శెట్టి వెంకట్రావు, అలిశెట్టి వెంకటేశ్వర్లు, జయరాం కృష్ణమాచారి, ఏలం పుల్లారావు, షేక్ ఖాదర్, వేశపోగు చిన్న, షేక్ సలీం, రవితేజ, ఎల్లా మహేష్, షేక్ సలీంబాషా, అలిశెట్టి విజయ్ కుమార్, రవితేజ, షేక్ నయాబ్ రసూల్, వెంకటేశ్వర్లు, బాలరాజు, శివకృష్ణ, షేక్ అలీ, డి.కాశిం, హరీష్, టిడిపి నాయకులు మహా నందిరెడ్డి, కాశిరెడ్డి, బిజెపి నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్రీయ కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెవి నారాయణ, ఓబిసి నాయకులు దూదేకుల మహేష్ పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అద్దంకి ఎంపీడీవో



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో మండల అభివృద్ధి అధికారి దేవసేన కుమారి మంగళవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆమె చేతుల మీదుగా పెన్షన్ అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ టీడీపీ అధ్యక్షుడు కరిముల్లా, గ్రామ తెదెపా నాయకులు మీరావలి, అశోక్, మౌలాలి,మేకల ఆదినారాయణ, అబ్దుల్లా,శివ, పెద్దన్న, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మం గళవారం ఉదయం ఆరు గంటలకే పంపిణీ చేయడం జరిగింది. తెలుగు దేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం చీరాల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి అహర్నిశలు పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, మైనార్టీ నాయకులు యాసిన్, మొహిద్దీన్, లాలా అహ్మద్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు తాడివారిపల్లి విద్యార్థులు ఎంపిక



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌కు తాడివారిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యా యులు అజీమ్ బాషా తెలియజేశారు. ఇటీవల ఒంగోలులోని హైదర్ క్లబ్ నందు జరిగిన జిల్లా స్థాయి అండర్ 14,17 పోటీలలో తాడి విష్ణు వెంగల్ రెడ్డి, పిన్నబోయిన శివ శంకర్, మండ్ల కార్తీక్, తాడి హైమావతి, మేకల భవాని, మేడబోయిన భాను శ్రీ, బైరెడ్డి స్నేహలత, నల్లబోతుల ప్రణతి, నల్లబోతుల లక్ష్మి, కోటపాటి అజయ్, కంచర్ల కళ్యాణ్ రామ్, జమ్ముల బాబు, జమ్ముల మహేష్ చంద్ర, మీనిగ శివకాశీరామ్ తదితర విద్యార్థులు ప్రతిభ కనబరిచారని వివరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు వ్యాయామఉపాధ్యాయులు మోడీ రాజశేఖర్‌ను అభినందించారు.

## ఘనంగా ముందస్తు దసరా వేడుకలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా పాఠ శాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీని వాసరెడ్డి అందరికి ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటానికి పూలమాలలతో అలకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమ్మవారికి విద్యార్థుల తల్లిదండ్రులు దీపాలంకరణ చేశారు. ఆ తరువాత తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రవీణ్ కుమార్ దసరా పండుగ ప్రాముఖ్యతను పిల్లలకు వివరించడం జరిగింది. ఈ సందర్భముగా పిల్లల వేషధారణ చూడముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్‌కుమార్, వై.వెంకటలక్ష్మి, కరీమునీసా, మాబున్ని, పర్వీన్, హేమలత, అంజలి, రేఖ, మంజు, రమాదేవి, అభినయ, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యం షాపులు మూసేసి సిబ్బంది నిరసన



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రభుత్వ మద్యం షాపు సిబ్బంది మంగళవారం షాపులు మూసేసి నిరసన చేప ట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న మద్యం షాపులు తీసేసి ప్రైవేటు షాపులు పెట్టే ఆలోచనలో ఉన్నారని, దానివల్ల రాష్ట్రంలో 15 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదొక ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో తమను రిక్రూట్ చేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపులు మూసేయడంతో షాపుల వద్ద మందుబాబులు బారులు తీరారు. అనంతరం ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వచ్చి మాట్లాడడం తో నిరసన విరమించారు.



## శాస్త్రీయ విజ్ఞానానంతోనే సమాజాభివృద్ధి ఎంఈఓ

పొదిలి, మేజర్‌న్యూస్: శాస్త్రీయ విజ్ఞానాం తోనే సమాజం అభివృద్ధి చెందు తుందని, సైన్స్ అభివృద్ధికి చెకుముకి టాలెంట్ పరీక్షలు దోహదప డతాయని ఎంఈఓ ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి పోటీలు పొదిలి, కొనకన మిట్ల, మర్రిపూడి మండలాలకు చెందిన 8,9,10 తరగతి విద్యార్థులకు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం శ్రీనివాస్ రెడ్డి చెకుముఖి ప్రతిభా పరీక్షల ప్రశ్న పత్రాలను జెవివి నాయకులు, ఉపాధ్యా యులతో కలిసి విడుదల చేసారు. ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ చెకుముకి పరీక్షలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. జెవివి రాష్ట్ర నాయకులు మాల కొండారెడ్డి మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, నైతిక విలువలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి దేవ ప్రసాద్, కొనకనమిట్ల,పొదిలి మండలాల జెవి వి.అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పివి కొండయ్య,ఐజాక్‌బాబు, వెంకటేశ్వర్లు, గోనె శ్రీనివాసులు, కోశాధికారి పి ఆంజనేయచౌదరి,పలువురు జెవివి సభ్యులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలకు ఎంపికైన పాఠశాల ఇవే మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో ప్రథమ స్థానం సాధించి, జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి . ప్రభుత్వ పాఠశాలల నుంచి కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రవేట్ విభాగంలో సరస్వతి విద్యా మందిర్, చిన్నారికట్ల, పొదిలి మండలం ప్రభుత్వ విభాగంలో పొదిలి జడ్పీహెచ్ఎస్ (సౌత్), ప్రైవేటు విభాగంలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియంస్కూల్, మరిపూడి మండ లంలో ప్రభుత్వ పాఠశాల విభాగం నుంచి కాకర్ల జడ్పీహెచ్ఎస్, ప్రైవేటు విభాగంలో గీతాంజలి ఇంగ్లీష్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు.

## నేడు చికెన్, మటన్, చేపలు విక్రయాలు నిషేధం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని చికెన్, మటన్, చేపలు, ఇతర మాంసము విక్రయాలను నిషేధించారు. ఈ నెల 2న చికెన్, మటన్, చేపలు, ఇతర మాంసపు దుకాణములను, హోటల్‌లను మూసి వేయ వలసినదిగా తెలియజేశారు. ఇందుకు భిన్నముగా ప్రవర్తించిన వారిపై మున్సిపల్ చట్టం 1965 మేరకు చర్యలు తీసుకొనబడునని కమీషనర్ హెచ్చరించారు.

## వార్డులో పింఛన్లు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఒకటో వార్డులో మంగళవారం తెల్లవారుజాము నుండి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య ఒంటరి మహిళ దివ్యాంగుల వితంతు పెన్షన్ల కార్యక్రమం ప్రారం భించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పందిళ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, ఎస్.కె అహ్మద్ బాషా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ మండప నిర్మాణానికి రూ.1,00,116 విరాళం



అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి అద్దంకికి చెందిన మోదడుగు వెంకటేశ్వ రరావు, సునీత దంపతులు రూ.1,00,116 విరాళాన్ని అం దించారు. మంగళవారం ఉద యం స్వామివారి దర్శనార్థం వచ్చిన దాతలు పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు కు విరాళాన్ని అందించారు.

## టైక్వాండో పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన పొదిలి విద్యార్థులు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలో మాస్టర్ కటారి రాజు వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఒంగోలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాలికల విభాగంలో షేక్ సుమయ ఫాతిమా, అండరు 14 బాలికల విభాగంలో షేక్ సాజియా, పి. శ్రీవాత్సల్య లు ప్రతిభ కనబరిచారు. వీరిని మంగళవారం ఉదయం టైక్వాండో మాస్టర్ కటారి రాజు, ఇన్స్ట్రక్టర్ విజయ్, పలువురు పెద్దలు అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనపర్చి పొదిలికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# మూడో తేదీ నుండి టెట్ పరీక్షలు : జిల్లా సంయుక్త కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 3 నుండి 21వ తేదీ వరకు టెట్ పరీక్షలు జరుగుతాయని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ తెలిపారు. ఈ పరీక్ష జిల్లాలో 4 కేంద్రాల్లో రెండు పూటలా ఉదయం 9.30 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 .30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఆన్లైన్‌లో పరీక్ష జరుగుతుందని, 11,566 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో టెట్ పరీక్ష ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి జాయింట్ కలెక్టర్ పలు సూచనలను జారీ చేశారు. ప్రతి కేంద్రాల వద్దా బందోబస్తు, 144సెక్షన్ విధించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్లైన్ పరీక్ష అయినందున నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఆర్.టి.సి బస్సు లను కేంద్రాలకు, బస్టాండ్‌కు నడపాలని, ముఖ్యంగా పండగ దినాల్లో, ఉత్సవాల్లో ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలనీ మెడికల్ అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్‌ను డి.ఈ.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఈ.ఓ సుభద్ర, డిప్యూటీ డిఈవో సుబ్బారావు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు డిమాండ్ చేశారు. ఒంగోలు పట్టణంలోని ఎన్జీవో హాల్ నందు దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని జిల్లా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు నోరు తెరవాలని న్యాయం జరిగే వరకూ దళిత క్రైస్తవులు నిద్రపోరని పిలుపునిచ్చారు. మతం మారిన కులం మారదని తెలిసినప్పటికీ, వారి ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతుల్లో మార్పు ఉండదని తెలిసినప్పటికీ అన్యాయం కొనసాగుతూనే ఉంది. రాజ్యాంగంలోని 14వ ఆర్టికల్ తన పౌరులకు ఇచ్చే సమానత్వపు హక్కును భంగపరుస్తూ ఆర్టికల్ 25 నుండి 28 గల మత స్వాతంత్రపు హక్కును కాలరాస్తూ అన్ని ప్రభుత్వాలు కాలయాపన చేస్తూనే ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా తక్షణమే 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ మూడవ పేరాను రద్దు పరచి దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని జాతీయ అధ్యక్షులు బ్రదర్ గద్దపాటి విజయరాజ్ గారు కేజీ బాలకృష్ణ కమిటీని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని పది లక్షల మందితో సంతకాల సేకరణ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కూడా నిర్ణయాన్ని తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బిషప్ సాంసన్, పాస్టర్ యూనియన్ ప్రెసిడెంట్, బ్రదర్ ఎస్ ఐజక్ బాబు, మన్న చర్చి సుదర్శన్, పాలపర్తి విజేష్ రాజు, ప్రసాద్ బాబు, లివింగ్ స్టన్, కొడవటికంటి సామ్రాట్, శామ్యూల్ కృపాకర్, ఎద్దు శశి భూషణ్, స్టూడెంట్ జెఏసి అధ్యక్షులు రాయపాటి జగదీష్, దళిత్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 23 మద్యం దుకాణాలు టెండర్లు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని ఐదు మండలాల్లో 23 మద్యం దుకాణాల నిర్వహణకు టెండర్లు పిలుస్తున్నట్లు సీఐ ఏ. భవానీ తెలిపారు. మంగళవారం అద్దంకి కార్యాలయం వద్ద ఆమె విలేకరులతో మాట్లాడారు. మంగళవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు అంతర్జాలంలో, ప్రత్యక్షంగా దరఖాస్తులు స్వీకరిస్తారని ఆమె వెల్లడించారు. ఒక్కో పేరుతో రూ రెండు లక్షల డీడీని 'జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్'అధికారి' పేరిట తీయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుతో కలిపి సదరు డీడీని కార్యాలయంలో అందించాలన్నారు. ఇలా వచ్చిన దరఖాస్తులన్నీ కలిపి లాటరీ ద్వారా దుకాణ లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. అద్దంకి పట్టణంలో ఐదు, గ్రామీణంలో రెండు, బల్లికురవలో 4. జే.పంగులూరులోకి, కొరిశపాడులో4. సంతమాగులూరులో 5 దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఎస్సైలు ఎస్.హర్షవర్ధన్రెడ్డి, జే.వెంకటేశ్వర్లు ఉన్నారు.

**నాలుగేళ్ల సెబ్‌కు విరామం..**

**పాత ఎక్సైజ్ విధానం పునఃప్రారంభం**

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఎక్సైజ్ శాఖలో కొత్తగా సెబ్(స్పెషల్ ఎన్ఫోర్స్మెంటు బ్యూరో) పేరుతో 2020 జూన్ నుంచి 2024 ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగింది. తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత పాత ఎక్సైజ్ విధానాన్ని పునః ప్రారంభించడంతో కార్యాలయానికి పాతపేరు కొనసాగిస్తుండటం విశేషం.

## పొదిలిలో ఆక్రమణలు తొలగింపు ప్రారంభించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఇరువైపుల సైడ్ కాలువలపై నిర్మించిన ఆక్రమణలను జెసిబి సహాయంతో మంగళ వారం తొలగించారు. మున్సిపల్ కమిషనర్ కమిషనర్ శ్రీనివాసరావు ఆక్రమాల తొలగింపును దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొదిలిలో ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరుస్తామన్నారు. ఆక్రమణ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నగర పంచాయతి అధికారులు మరియు సిబ్బంది, ఆక్రమణ తొలగింపులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమంలో పాల్గొన్న శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావుఎస్సై వి.వేమన, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపడం అభినందనీయం

**– వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఏడుకొండలరావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు అకడమిక్, ఇంటర్ కాలేజ్, జోనల్ స్థాయిలో ప్రతిభ చూపడం సంతోషించ తగ్గ విషయమని, ఇటీవల జరిగిన జోనల్ స్థాయి క్విజ్ పోటీల్లో సర్జరీ విభాగంలో మొదట స్థానాల్లో నిలిచారని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపల్ ఛాంబర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను అయన అభినందించారు. నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని అనేక కళాశాలల నుంచి అనేక మంది పిజీ విద్యార్థులు పాల్గొన్నారని, ఈ పోటీలో మొదటి బహుమతిగా క్యాష్ ప్రైజ్ 5 వేల రూపాయలు అందించారన్నారు. గెలుపొందిన విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ వెల్లడించారు. డా. జయ చంద్ర, డా. సునీల్ వర్మ, డా. మనోజ్ఞ, డా. వశిష్ట, డా. లోహిత, డా. ప్రవీణ్ కుమార్‌లు వున్నారు. కళాశాల విద్యార్థులు పేపర్ ప్రెసెంటేషన్, వివిధ విభాగాల్లో ప్రతిభ చూపుతున్నారని, వీరిని ప్రోత్సహిస్తున్న, ప్రొఫెసర్‌లకు సిబ్బందికి అయన అభినందనలు తెలిపారు.



## వృద్ధులకు, వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి పట్టణంలో మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాం మాధవరావు తనయుడు మద్దాళి పవన్ కుమార్ జ్ఞాపకార్థం వృద్దులు, వితంతువులకి చీరలు, దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. వారిలో మార్తమ్మ, సుశీలమ్మ, దానమ్మ, రాణి, కోటయ్య, అక్కులు, అక్కమ్మ, ఎస్తేరమ్మలు ఉన్నారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డా.మద్దారి మాధవరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బాపు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. మహాత్మా గాంధీ సత్యం, అహింస అనే ఆయుధాలతో ప్రపంచానికి కొత్త దారి చూపిన మహాత్ముడు గాంధీ అని కొనియాడారు. బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ అపూర్వ సహకారం మరవలేనిదని, వారి పోరాటం వల్లే ఈ రోజు మనం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.మద్దాం మాధవరావుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు చిరంజీవి, జగజీవన్ రామ్ యూత్ అధ్యక్షులు గుంటూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



అద్దంకి మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కాకానిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో 40 ఆబ్జెక్టివ్ టైపు పరీక్షను ఒక గంట వ్యవధి లో నిర్వహించడమైనది.13 స్కూల్స్ నకు సంబంధించి టీముకు ముగ్గురు చొప్పున 16 టీమ్స్ అనగా 48 మంది ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ఎం గురవయ్య మాట్లాడుతూ ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ లు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మేధస్సుకు పదును పెడతాయని అన్నారు. జన్మ విజ్ఞాన వేదిక సభ్యులు బీవీ రత్నం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, రుజువైన దాన్నే నమ్మాలని, మూఢనమ్మకాలకు స్వస్తి పలకాలని అన్నారు.ఈ టెస్ట్ లో ప్రథమ స్థానంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ ,ద్వితీయ స్థానంలో తిమ్మాయపాలెం హై స్కూల్, తృతీయ స్థానంలో శంకవరపాడు హై స్కూల్ విద్యార్థులు అర్హత సాధించి జిల్లా లెవెల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, జనరల్ సెక్రెటరీ బి చంద్రశేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చక్రాలతో రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు

**ఎస్సై పట్టాభిరామ్ హెచ్చరిక**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: దమ్ము చక్రాల ట్రాక్టర్లతో గ్రామాలలో ట్రాక్టర్లను తిప్పితే రోడ్లు మరమ్మత్తులకు గురైప్రమా దాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయని దమ్ము ట్రాక్టర్ల యజమానులు ఈ విషయాన్ని గమనించి జమ్ము చక్రాల ట్రాక్టర్లను గ్రామానికి బహిరంగ ప్రదేశాలలో నిలుపుదల చేసుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం పట్టాభి రామయ్య హెచ్చరించారులక్షల రూపాయలు వెచ్చించి ప్రభుత్వాలు రోడ్లు నిర్మిస్తుంటే అలాంటి రోడ్లను దమ్ము ట్రాక్టర్లు వినాశనం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు గ్రామాలలో దమ్ము ట్రాక్టర్లు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే 5 వేల నుండి పదివేల వరకు జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు మంగళవారం కామేపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు గ్రామస్తులు రైతుల సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు గాంధీ జయంతి వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ స్వాతంత్రం కొరకు గాంధీజీ చేసిన కృషి, గాంధీజీ చేసిన ఉద్యమాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనేక మంది స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల గురించి విపులంగా తెలియచేశారు. తదుపరి ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు డాక్టర్.కే. విజయబాబు, డాక్టర్ ఎన్.శ్రీనివాసచార్యులు, ఎన్.జయసింహ, జీ.రమేష్, అతిథి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని గాంధీ జయంతి వేడుకలని జయప్రదం చేశారు.

## రామచంద్రకోటలో పొలం పిలుస్తుంది



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రామచంద్రకోట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల టీడీపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, దర్శనం చంటి పాల్గొని ఏపీ సీఎం ఎఫ్ కింద బ్రాహ్మస్త్రం కాషాయం తయారు చేసే విధానం గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ అవగాహన కల్పించారు.

## ఎండు తెగులు నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: రైతులు పత్తి పంటలో వచ్చే ఎండు తెగులు పట్ల అప్రమత్తంగా వుండాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నారాయణ కోరారు. మంగళవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా వెంకటాపురం ఇండ్ల చెరువు గ్రామాలలో రైతులతో కలిసి ప్రత్తి, కంది, మిరప, పొగాకు పంటలను పరిశీలిచారు. ప్రత్తిలో ఎండు తెగులు గుర్తించి దాని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటర్ నీటికి 5 గ్రాములు లేదా రెడోమిల్ మందు 3 గ్రాములు కలిపి మొక్క మొదల్లు బాగా తడిచేల పోసుకుంటే మంచి ఫలితముంటుందని, తెగులు సోకిన మొక్కకే కాకుండా నాలుగు వైపులా వున్న మొక్కలకి కూడా వాడినట్లేతే ప్రక్క మొక్కలకి వ్యాప్తి చెం దదని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసా య సహాయకులు వి.విన్ని బాబు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక హైస్కూల్లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో పది, ఏడు తరగతుల విద్యార్థులు స్వయంగా ప్లాస్టిక్ వాడకం వల్ల కలుగు నష్టాలు స్క్రిప్ట్‌గా చేసి వినోదాత్మక రూపంలో విద్యార్థులు తోటి విద్యార్థులకు వివరించారు. ఈ స్క్రిప్ట్ మీద అభిప్రాయాలను హెచ్ఎం ఎన్.ఉమహేశ్వరి ఉపాధ్యాయులు ఫణి, చెంచయ్యలు తెలియజేశారు. ఈ స్క్రిప్ట్‌లను విద్యార్థులకు నేర్పించి ప్రదర్శించడంలో ఉపాధ్యాయురాలు వజ్రాలు, మాధవి లత, గైడ్ టీచరుగా వ్యవహరించారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయానికి 1000 ఆవులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంపై జరుగుతున్న ప్రచారానికి సంబంధించి పుంగనూరు నుండి తిరుమల వరకు పాదయాత్ర నిర్వహించిన భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్ మంగళవారం ముగింపు సందర్భంగా వెంకటేశ్వరస్వామి భక్తులకు ఎలాంటి అపోహలు లేకుండా పోవాలంటే ఆయన వంతు భాగంగా 1000 ఆవులు ఇస్తానని మరో లక్ష ఆవులను సమీకరిస్తానని, దేవస్థానం వారు డైరీని ఏర్పాటు చేయాలని ప్రకటించిన రామచంద్ర యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల మనో భావాలను దెబ్బతీసే విధంగా రాజకీయ పార్టీ వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరంగా ఉందని ఎంతో పవిత్రంగా భావించేటువంటి లడ్డు ప్రసాదంపై భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తిరుమల దేవస్థానం స్వయంగా పాల డైరీ ఏర్పాటు చేసుకొని ప్రసాదానికి అవసరమైన ఆవు నెయ్యిని సొంతంగా ఏర్పాటు చేసుకున్నట్లైతే ఎలాం టి అపోహలు ఉండవని రామ చంద్ర యాదవ్ సూచించిన విధంగా ఆవుల నుంచి సొంతంగా నెయ్యి తయారు చేసు కుని లడ్డు ప్రసాదానికి ఉపయోగించుకోవాలని, వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని శ్రీనివాసులు తెలిపారు.

# కోవిలంపాడులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో యన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు అందించి అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటివద్దకు వచ్చి అందించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజాప్రభుత్వ పాలనకు ప్రజాసంక్షేమానికి నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికి ఆదర్శంగా అభివృద్ధి చేసి టిడిపి కూటమి ప్రభుత్వం నిలబ డుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమడసాని బాలకే శవరెడ్డి, ఆర్.కె.వలి, షేక్ రజ్జాబ్ బాషా, దొనపాటి మోహ నరెడ్డి ,షేక్ నాయబ్ రసూల్, జిల్లెళ్ల లక్ష్మీనారాయణరెడ్డి, షేక్ ఖలీల్, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి: సీఐ ఖాజావలి




కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని సీఐ షేక్ ఖాజావలి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐ షేక్ ఖాజావలి మాట్లాడుతూ ఇంటర్నెట్ వాడకం తమ చదువులకు ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లి హెచ్ఎం మాధవ శర్మ, డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బాలకృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ యేసురత్నం, పీసీపల్లి ప్రిన్సిపల్ విజయ శంకర్, సీనియర్ అధ్యాపకులు కాసింపీరా, కె.సురేష్, వి.రామరాజు, ఎస్.కె.కోటి సాహెబ్, చెక్క చెన్నకేశవులు, పివి రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత వైపు విద్యార్థుల ప్రతి అడుగు అభినందనీయం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు కళాశాలలో 15 వ రోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోషకాహార విలువ లను, ఆహార భద్రతను, ప్లాస్టిక్ నిర్మూలనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్క అడుగు స్వచ్ఛత వైపు, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా, ప్లాస్టిక్ను నిషేధిద్దాం అనే నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు ప్లాస్టిక్ సంచులును ప్లాస్టిక్ బాటిల్స్ ను సేకరించారు. విద్యార్థిని విద్యార్థులకు సమాజ సేవ పట్ల ఉన్న ఉత్సాహానికి ఆ కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం.సర్దార్ బేగ్ అభినందించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా. విమల బీర, డా. బ్లెస్సి సాగర్, డా. ఈ. గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలొ ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో పింఛన్లు పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామం పంచాయితీలోని ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటలకు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు పాల్గొని అర్హులందరికీ ఇంటికి వచ్చి పింఛను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, సచివాలయం అధికారులు, పింఛన్ దారులు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీలో అడుసుమల్లి



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు టిడిపి సీనియర్ నాయకులు శ్రీ అచ్చమాంబా దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు పింఛన్లను అందజేశారు. మంగళవారం మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని రఘునాథపురం, కమ్మవారిపాలెం, అపమాంబపురం గ్రామాలలో లబ్ధిదారులకు అధికారులతో కలిసి రూ.4వేలు పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చుంచు మాల్యాద్రి, అల్లూరి మాల్యాద్రి, అడుసుమల్లి సురేష్ బాబు, మెలింగి జనార్దన్ పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వీరేపల్లి, చాకిచర్ల గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు బి.తిరుమల జ్యోతి, బి.జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక, ఆధునిక పరిజ్ఞానం తీసుకురావడం, నిరంతరం సాగులోని మెలుకువలు రైతు వద్దకు చేర్చడం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందడం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటం తదితర విషయాల గురించి రైతులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి సర్పంచ్ కాకర్లపూడి వెంకట సుధారాణి, రైతులు పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం జరగాలి



కంభం, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న కాటమాల చెన్నకేశవ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కులాహంకారాలతో దళితులపై దాడులు అత్యాచారాలు జరుగుచున్నవి రాష్ట్రంలో దళిత సమస్యలు పెరిగిపోవుచున్నది దళితుల భూములకు రక్షణ లేకుండా పోవు చున్నవి అనేక చోట్ల దళితుల భూము లు అగ్ర కులస్తులు ఆక్రమించుకొని వారిపై దాడులు చేయుచున్నారు. కొంతైనా పరిష్కారం జరగాలంటే గత రెండు నెలల నుండి ఖాళీగా ఉన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ను, కమిషన్ మెంబర్స్‌ను నియమించుటకు ముఖ్యమంత్రి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జోక్యం చేసు కొని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పింఛన్ పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలో మంగళవారం ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది అగ్రికల్చర్ ఆఫీసర్ దేవీ రెడ్డి శారద ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి శేషయ్య, దిరిశనం వెంకటేశ్వర రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని ఎన్టీఆర్ భరోసా పింఛన్ అధిక మొత్తంలో ఒకేరోజు 100శాతం పింఛన్ పంపిణీ చేసి పేద ప్రజల మన్నులను పొందుతున్నార న్నారు. ఈ టీడీపీ పార్టీ నాయ కులు పెనుమాల బాలయ్య, పెనుమాల విజయ్ కిరణ్, వెండిదండి లింగేశ్వర రెడ్డి, సూరెడ్డి రమణారెడ్డి, మూరక వెలుగొండ స్వామి రెడ్డి, ఐటీడీపీ నాయకులు కోటికల బాల వెంకటేశ్వర్లు, మూరక రమణా రెడ్డి, కోలా గురవయ్య, బొప్పరాజు నాగేశ్వరరావు, బొప్పరాజు పరశురాం, మూరక చందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో టీడీపీ శ్రేణులు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రభుత్వ అధికారులతో ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ చేయటం జరుగుతున్న దని తెలుగుదేశం పార్టీ నాయకులు,శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు లంకోజీ మల్లేశ్వరరావు అన్నారు.వేమూరు మండలం చావలి శివారు కొత్తపాలెం మంగళవారం గ్రామంలో సచివాలయ అధికారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు,క్రియాశీల సభ్యులతో కలసి వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలం సుబ్బారావు,గోపాలం రామ్ బసవ ప్రసాద్, వెలివల ఉపేంద్ర, లంకోజి శ్రీనివాసరావు, తోట వెంకట సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మోబిరక్షతిబిరక్షితః సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శ్రీ శ్రీ తిరుమల తిరుపతి పవిత్ర ప్రసాదం (లడ్డు) తయారీలో జరిగిన నెయ్యి అవతకవతల పై 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన దీక్షకు సంఘీభావంగా బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆదేశాలు మేరకు బాపట్ల విశ్వహిందూ పరిషత్ సత్సంగ పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజిని బాపట్ల పట్టణం భీమా వారి పాలెం రామాలయం నందు ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు.

## వర్గీకరణ, క్రిమిలియర్‌కు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి రావాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ,క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి రావాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్ పిలుపునిచ్చారు. కర్లపాలెం సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎస్సీ నాయకులతో కలిసి మంగళవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కలిసి వచ్చే అన్ని వర్గాలను కలుపుకొని వర్గీకరణకు క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా వచ్చే నెలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అందర్నీ కలుపుకొని వెళ్లేలా కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు. ఆయన వెంట దళిత నాయకులు గోవాతోటి విజయకుమార్, యారం ఇసాక్ సాగర్, బెనర్జీ, ధర్మేంద్ర, మార్పు సత్యం మాల తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అధికారులు పనిచేయాలి

దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని అధికారులందరూ పార్టీలకతీతంగా పనిచేయాలని దొనకొండ ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు పార్టీలకతీతంగా పనిచేస్తూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అందుకు ప్రజాప్రతినిధులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

# కామ్రేడ్ ఉన్నం నాగేశ్వరరావు సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరులో కామ్రేడ్ ఉన్నం నాగేశ్వరరావు సంస్మరణ సభ కరపత్రాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి చికిలం చిన్న తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం గుంటూరు జిల్లా ఉమ్మడి సంయుక్త కార్యదర్శి చిన్న మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పైగా ప్రజా కళామండలి కళాకారుడుగా, డప్పు దరువుతో, తన ఆట పాట మాటతో, ప్రజలను ఉరుతలుగించిన, గొప్ప కళాకారుడు కామ్రేడ్ ఉన్నం నాగేశ్వరరావు అని ఆయన ప్రజా



ఉద్యమంలో, ప్రజలు పోరాటాలలో, మమేకమై తన కుటుంబాన్ని కూడా కళాకారులుగా తీర్చిదిద్ది ఉద్యమాల్లో భాగస్వాములను చేశాడు, ఆయన కృషిని కొనియాడారు. ఈ నెల ఆరవ తేదీ ఉదయం 10 గంటలకు సత్తెనపల్లిలోని వడ్డేపల్లిలో జరగబోయే సంస్మరణ సభను జయప్రద చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి శిఖినం చిన్నా, ప్రజా కళా మండలి గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు బొల్లాపల్లి బెన్నిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సనాఉల్లా, షేక్ మౌలాలి, గొట్టిపాటి పవన్ కుమార్ శేషు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పది రూపాయల రుసుంతో పక్కా సమాచారం

పామూరు, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుడు పది రూపాయల రుసుం చెల్లిస్తే 30 రోజుల్లో సమాచారం అందజేయడం జరుగుతుందని తహసిల్దార్ బివి. రమణా రావు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ బివి రమణారావు మాట్లాడుతూ అధికార యంత్రాంగం పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వ విభాగాలు ప్రజలకు జవాబుదారితనం ఉండటం కోసం సమాచార హక్కు చట్టం 2005 లో పెట్టారన్నారు. దరఖాస్తు కోసం నిర్దిష్ట నమూనా ఏమి ఉండదని తెల కాగితంపై చేతితో రాసి సమాచారం కోరవచ్చు



అన్నారు. బిపిఎల్ కేటగిరి వారు ఏమి చెల్లించవల సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ ఇవి రమణ, ఎంఏఓ కె.రాధ, ఎంపీడీవో సురేష్, హెచ్ఓ కుసుమ కుమారి, ఏపీవో మాల్యాద్రి, డిటి పృధ్వి, మండలంలోని అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుకి ఘన వీడ్కోలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన అచ్యుత రావు సాధారణ బదిలీలలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు దొనకొండ మండలానకు వెళ్తున్న సందర్భంగా గ్రామ సచివాలయంలో సర్పంచ్ పల్లెపోగు వరాలు అధ్యర్యంలో పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా గత 5 సంవత్సరాలుగా అచ్యుత్ రావు విధులు నిర్వహించి గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం ప్రకటించారని గ్రామపంచాయతీ సిబ్బంది అతనికి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సత్కరి



ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పరిషత్ కార్యా లయ సిబ్బంది, లూథరన్ పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వపాలన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా పారదర్శక పాలన అందిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా మండలంలోని చెర్లోపల్లి పంచాయతీలో పలువురు పింఛన్ లబ్ధిదారులకు స్థానిక సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామితో కలిసి నగదు అందజేశారు. ఈసందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ ఒకటవతేది ఇంటివద్దకు వచ్చి దాదాపు 90శాతం పింఛన్లు పంపిణీచేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రికార్డు సాధించినట్లు అన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదప్రజలకు వరం అని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం టీడీపీ జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంతో



సాధ్యమని నిరూపించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, మండల పరిషత్ ఇఓపీఆర్డీ సుందరరామయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యాలయంలో 'స్వచ్ఛత హి సేవా'

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలలో భాగంగా మంగళవారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ నందు స్కౌట్ అండ్ గైడ్స్, పురపాలక శాఖ, గుడ్ హెల్ప్,కస్తూర్బా గాంధీ విద్యాలయ ఆధ్వర్యంలో స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమీషనర్ డానియేల్ జోసఫ్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ పరిశుభ్రత సందేశాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. మంచి భవిష్యత్తు కోసం ప్రతి పౌరుడు బాధ్యత వహించి స్వచ్ఛ ప్రచారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,



హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు,శానిటరీ సెక్రటరీలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జివన్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్ 14,17 అథ్లెటిక్స్ విభాగంలో 5 గురు, చెస్‌లో ఒకరు, వాలీబాల్‌లో నలుగురు, కబడ్డీలో నలుగురు మొత్తం 14 మంది విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పివి రమణయ్య తెలిపారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు జాన్‌ను ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ అభినందించారు.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 60 సంవత్సరాలకు పైబడిన వారిలో వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యాధికారిని డాక్టర్ నాగమహేశ్వరి మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారిలో వచ్చే అనారోగ్య సమస్యలు కంటిచూపు మందగించడం, బీపీ, షుగర్, గుండె సమస్యలు, కీళ్ల నొప్పులు మొదలైన సమస్యలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రి ఫిజియోథెరపిస్టు డాక్టరు లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ వృద్ధులకు వచ్చే మోకాలు నడుము మెడ భుజం మొదలగు కీళ్ల నొప్పులకు పక్షవాతము మరియు మూతి వంకర పోవడం ఇలాంటి సమస్యలకు ఫిజియోథెరపీ ద్వారా చికిత్స చేయవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం రోజు నెల మొత్తం జరుగుతుంది అని సమస్యలు ఉన్నవారు ఆసుపత్రికి వచ్చి సంప్రదించి చికిత్స చేయించుకోవచ్చు అని తెలిపారు.

# విద్యార్థులు మూఢనమ్మకాలు అందవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలి



## జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.జవహర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చీమకుర్తిలోని బాలికల గురుకుల పాఠశాల నందు జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రం విడుదల సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ జవహర్ మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు అంద విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని, అలాగే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక గత 30 సంవత్సరాల పైగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజ లను చైతన్యవంతం చేస్తూ మూఢనమ్మకాలపై ఉద్యమిస్తుందని అన్నారు. జెవివి చీమకుర్తి మండలశాఖ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు కార్యదర్శి చలువాది రమేష్ ట్రెజరర్ బి ఆంజనేయులు ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు హై స్కూల్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విభాగంలో బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా ప్రైవేటు విభాగంలో సిపి ఎస్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ప్రభుత్వ విభాగంలో గోనుగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించగా తృతీయ స్థానాన్ని పల్లామల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రైవేట్ విభాగంలో విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు ద్వితీయస్థానం సాధించగా తృతీయ స్థానాన్ని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు . ఎంఇఓ శివాజీ విద్యార్థులకు సైన్స్ దృక్పథం పట్ల సందేశాన్ని ఇచ్చారు. అనంతరం చీమకుర్తి సీఐ సుబ్బారావు గారు సమకూర్చిన సైన్స్ విజ్ఞాన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్‌లు చలువాది బద్రీనాథ్, నూనె సుబ్రహ్మణ్యం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు నూనె హేమ సుందరం జామెంట్రీ బాక్సులు పల్లపోతు శంకర్, రైటింగ్ ప్యాడ్స్, పెన్ను, తాళ్లూరి చలపతి, లాంగ్ నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో జేవివీ పూర్వ అధ్యక్షులు అంబటి వీరారెడ్డి నూనె వంశి కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు



కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులందరూ శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకొని నేటి విద్యార్థి దశ నుంచి కృషి చేసినట్లయితే భావిభారత శాస్త్రవేత్తలుగా తయారు కాగలరని మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి జనవిజ్ఞాన వేదిక సైన్సు సంబరాలలో వక్తలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఈఓ బివి రత్నం, అల్లినగరం పాఠశాల హెడ్మాస్టర్ గురుస్వామిలు మాట్లాడుతూ విద్యార్థుల మూఢనమ్మకాలను నమ్మవద్దని శాస్త్రబద్ధమైన అధ్యయనం కోసం కృషి చేయాలని విద్యార్థి దశ నుంచే శాస్త్రీయపరమైన విజ్ఞానాన్ని పెంచుకొని బావిభారత శాస్త్రవేత్తలుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే జిల్లా స్థాయికి ఎస్సి ఎన్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి నాయకులు విశ్వరూపం, పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు తప్పనిసరిగా కౌలుకార్డ్ తీసుకోవాలి





చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ-అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు.మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవారాలలో రోజూకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. భూసార పరీక్షలు వలన కలిగే ప్రయోజనాలు గురించి, పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసు కొంటే కలిగే ప్రయోజనాలు, కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. కంది, వరి పంటలను పరిశీలించి పురుగులు తెగుళ్ల పాటించవలిసిన నివారణ పద్దతులు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ పశు సంవర్దక సహయకులు, రైతులు పాల్గొన్నారు.

**వేటపాలెంలో...**

మండలంలోని చల్లారెడ్డిపాలెం-1, కొత్తపేట-3 రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోప్రతి మంగళవారం, బుధవారం నిర్వహించుట జరుగుతుందని ఈ సందర్భంగా ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తారు. మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో ఐ.కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం దోహదం చేస్తుందని తెలియజేశారు. ఈపొలం పిలుస్తోంది కార్యక్రమంలో క్షేత్రస్థాయి సమస్యలకు తక్షణం పరిష్కారం సూచించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**కొమరోలులో...**

పొలం పిరుస్తుంది కార్యక్రమం ప్రతివారం మంగళ, బుధవారాలలో నిర్వహించడం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కార మార్గం దొరుకుతుందని వ్యవసాయ అధికారి రాజశ్రీ మంగళవారం బావాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజుకు రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలంబాట పంటల సాగుపై చర్చలు నిర్వహించడం, రైతులకు ఆధునిక వ్యవసాయక సాంకేతిక సమాచార పరిజ్ఞానం చేరవేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలను తక్షణమే పరిష్కార మార్గం సూచించడం కూడా జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ, స్థానిక వ్యవసాయ సహాయకులు శిరీష, నాన్సీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైకాపా నేతలతో ప్రకాశం వైకాపా అధ్యక్షులు బూచేపల్లి బేటి



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణ వైకాపా నేతలతో ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మంగళవారం బేటీ అయ్యారు. హైదరాబాద్ నుంచి వస్తున్న ఆయనకు వైకాపా పట్టణ పార్టీ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి సారథ్యంలో స్వాగతం పలికారు. కొద్దిసేపు ముచ్చటించిన తరవాత ఈనెల 4వ తేదీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు బూచేపల్లి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా నియామకం కాబడిన ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డిని పలువురు అభినందించారు. బూచేపల్లి ని కలిసిన వారిలో గూడా శ్రీనివాసరెడ్డి, రామాయపాలెం సర్పంచ్ రామాంజనేయరెడ్డి, కుందుర్తి రాఘవరెడ్డి, జమ్మలమడక హనుమంతరావు, స్వర్ణ వంశీకృష్ణ,సుబ్బయ్య,పరిమి ప్రసాద్, ఆచారి తదితరులు ఉన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## – జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సురేష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సురేష్ హెచ్చరించారు. ఒంగోలు పట్టణములోని స్కానింగ్ సెంటర్స్ అమలు తీరును సంబంధిత వైద్యాధికారులు పరిశీలించారు. పి.సి.పి.యాన్.డి.టి చట్టాన్ని తప్పకుండా అమలు పరచాలని సూచించారు. స్కానింగ్ రిపోర్టులపై 'లింగ నిర్ధారణ పరీక్షలు చట్టం ప్రకారం నేరం' అని ముద్రించాలి స్కానింగ్ సెంటర్ వివరాలు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో సరిపోవాలని తెలిపారు. నెల వారి నివేదికలు 5వ తేదీలోపు పి.సి.పి.యాన్.డి.టి వెబ్ పోర్టల్ నందు నమోదు చేయవలెను నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడునని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం (పి.సి.పి.యాన్.డి.టి) కు లోబడి నియమ నిబంధనలు తప్పనిసరిగా అమలుచెయ్యాలని స్పష్టం చేశారు. పి.సి.పి.యాన్.డి.టి చట్టం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ స్కానింగ్ గదిలో రిసెప్షన్‌లో ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రములో జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, ఉప మాస్ మీడియా అధికారి సరోజినీ, పాల్గొన్నారు.

# ఫించన్ల పంపిణీలో పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మీ

ఒంగోలు,మేజర్‌న్యూస్ : నగరంలోని 29వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. సచివాలయ ఉద్యోగులతో కలిసి డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మిలు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఇంటింటి వెళ్లి పెన్షన్లదారులతో అప్యాయంగా పలకరించి పెన్షన్ నగదును వారికి అందజేసి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, టిడిపి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# మార్కాపురం భాష్యం పాఠశాలలో ముందస్తుగా విజయదశమి సంబరాలు



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్. పట్టణంలోని భాష్యం పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈనాటి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కేవీ నాగరాజు అధ్యక్షత వహించారు విజయదశమి ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ చెడును విడిచిపెట్టి మంచిని అలవర్చుకోవడానికి చెడుపై మంచి ఎప్పుడు గెలుస్తుందని వివరించారు దుర్గాదేవి మహిషాసురుడు అనే రాక్షసుడిని సంహరించడం వలన విజయదశమి అనే పండుగ వచ్చిందని ఆ పండుగను దసరా పండుగ అని కూడా పిలుస్తారు అని తెలిపారు ఈనాటి కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కెవి నాగరాజు లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ ఎన్ హేమ సుధా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు నుండి శ్రీగిరిలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలను అక్టోబర్ 3 నుండి 12 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణా రావు, ధర్మ కర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి వెల్లడించారు. 3 వ తేదీ గురువారం సాయంత్రం 6.30లకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు కలశ స్థాపన నిర్వహిస్తారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాలు అక్టోబర్ 10, 11, 12 తేదీలలో జరుగుతాయి. 10వ తేదీ గురువారం ఉదయం 5గంటలకు శ్రీవారికి తులసి దళాలతో సహస్రనామార్చన, సాయంత్రం 7 గంటలకు హనుమంత వాహన సేవ నిర్వహిస్తారు.



ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తారు. 11వ తేదీ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు శ్రీవారికి శుక్రవార అభిషేకం, సహస్రనామార్చన, సాయంత్రం ఏడు గంటలకు శ్రీవారి ఊంజల సేవ జరుగుతాయి. శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్ చే భక్తి సంగీత విభావరి జరుగుతుంది. 12వ తేదీ శనివారం ఉదయం శ్రీవారికి తోమాల సేవ , సహస్రనామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం, అద్దంకికి చెందిన స్వర్ణ సుబ్బారావు బృందంచే కోలాట ప్రదర్శన జరుగుతాయి. భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

## ప్రోగ్రామింగ్ ఇన్ సి సర్టిఫికేట్ కోర్సులో విద్యార్థినీల ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), విద్యార్థులు గత నెల 28వ తేదిన ఐఐటీ ముంబైకి చెందిన స్పోకెన్ ట్యుటోరియల్‌లో ఆన్‌లైన్ టెస్ట్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఆన్‌లైన్ పరీక్షకు విద్యార్థులు 01.07.2024న కోర్సుల్లో నమోదు చేసుకొని 28.09.2024న పూర్తి చేశారు. ప్రోగ్రామింగ్ ఇన్ సి సర్టిఫికేట్ కోర్సులో 36 మంది విద్యార్థులు పాల్గొని 33 మంది ఉత్తర్ణత సాధించారు. అదే విధంగా, పైథాన్ 3.4.3 సర్టిఫికేట్ కోర్సులో 23 మంది విద్యార్థులు పాల్గొని 20 మంది ఉత్తర్ణత సాధించారు. ఆన్‌లైన్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ మీరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి, సమర్థవంతమైన, సృజనాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి దృష్టిని పెట్టండి. నూతన ఆవిష్కరణలను నేర్చుకొండి, ప్రాజెక్టులలో పాల్గొనండి, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఏఐ టూల్స్ ఉపయోగించండి. ఈ కార్యక్రమంలో మొత్తం 59 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జవహర్ నాలెడ్జ్ కేంద్రం కూర్పు పర్యవేక్షకురాలిగా డా.రాజ్యలక్ష్మి పనిచేశారు. జెకెసి ఫుల్ టైమ్ మెంటర్ సురేష్ కుమార్ కోర్సులను నిర్వహించారు. ఈ నెల 2వ తేదీ మొత్తం బికాం 52 మంది విద్యార్థులు లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో స్పోకెన్ ట్యుటోరియల్, ఐఐటీ ముంబైలో ఆన్‌లైన్ పరీక్షలో పాల్గొననున్నారు. మొత్తం ఆన్‌లైన్ కోర్సులు స్పోకెన్ ట్యుటోరియల్, ఐఐటీ ముంబై ద్వారా నిర్వహించబడ్డాయి. ఇందులో జవహర్ నాలెడ్జ్ కేంద్రం ప్రధాన పాత్ర పోషించింది. ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి కంప్యూటర్ నైపుణ్యాల కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి పూర్తి టీమ్‌ను అభినందించారు.

## 776 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 486 బేళ్లు తిరస్కరణ జరిగినట్లు కొండపి వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. నీళ్ళు చొటపాలెం, పోలిరెడ్డి పాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి, ఎన్ఎన్ కండ్రిక, పెట్లూరు, వర్ధినేనివారి పాలెం జగ్గరాజుపాలెం, అయ్యప్పరాజు పాలెం, నరసరాజు పాలెం, పెద్దకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 1262 బేళ్లు వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 776 బేళ్లను కొనుగోలు చేశారు. వ్యాపారులు వివిధ కారణాలతో 486 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర రూ.కేజీ 358లు, కనిష్ఠ ధర రూ.140 సరాసరి ధర 192.99లు వేలంలో 10 మంది వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా వేలానికి సెలవు ప్రకటించినట్లు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.



## జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల స్థాయి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ పరీక్షకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి తెలిపారు. బుధవారం కొత్తపట్నం హై స్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో మండలంలోని కొత్తపట్నం, అల్లూరు, ఆలూరు, ఈతముక్కల, గవల్లపాలెం, మోటుమాల, పాఠశాల విద్యార్థులు హాజరైయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి పోటీ పరీక్షకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగే చెకుముఖి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని ప్రశ్నించే తత్వాన్ని శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలియజేశారు అదే విధంగా విద్యార్థులందరూ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనేటట్టు ప్రయత్నం చేయాలని కోరారు. ఈ మండల స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ఈతముక్కల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం, కొత్తపట్నం విద్యార్థులు ద్వితీయ స్థానం, ఆలూరు విద్యార్థులు తృతీయ స్థానంలో గెలుపొందారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ధనలక్ష్మి, యు. శ్రీనివాసన్, జి.నాగేశ్వరరావు, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ కె. హరిబాబు, శరత్ చంద్ర, జి.ఉమామహేశ్వరి, ఈతముక్కల పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కే.లక్ష్మీనారాయణ, ఆలూరు టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య, వంట కార్మికులకు ఘన సన్మానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని ప్రధానోపాధ్యాయురాలు ఎం. శ్రీదేవి తెలిపారు. బుధవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కొత్తపట్నం నేతాజీ ట్రూప్ వారిచే కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య, వంట కార్మికుల కు ఘనంగా సన్మానం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మన్నం శ్రీదేవి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేసే వంట కార్మికులకు 8 మందికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతాజీ ట్రూపు వారు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో భారత్ కౌశల్ గైడ్స్ ప్రకాశం జిల్లా డిస్ట్రిక్ ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకటేశ్వరరావు, డిస్టిక్ ట్రెజరర్ పర్రే వెంకట్రావు, గైడ్స్ టీచర్ పద్మశ్రీ , పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ హరి బాబు, స్కూల్ బస్ అసిస్టెంట్ డి. సాయి కిషోర్, ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను అనుసరించాలని పరిశుభ్రత పర్యావరణం జీవితంలో ఒక భాగం చేసుకోవాలని కోరారు.

## జాజి టెక్నాలజీని సందర్శించిన పాలిటెక్నికల్ విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పారిశ్రామిక సందర్శనలో భాగంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఒంగోలులోని జాజి టెక్నాలజీని సందర్శించారు. కంప్యూటర్ విభాగం తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజి టెక్నాలజీస్ హెచ్ఆర్ మేనేజర్ బిందు సాఫ్ట్‌వేర్ రంగం లో ఉన్నా ఉపాధి అవకాశాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా పేస్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్ది శెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తరగతి గదిలో చదువుతో పాటు విజ్ఞానాన్ని సాధించేందుకు పారిశ్రామిక సందర్శన ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి. కోటిరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.కె మూర్తి, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ కే.రూప అక్కేష్,పాలిటెక్నిక్ కంప్యూటర్ విభాగం హెచ్.ఓ.డి బి. సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## ఎస్సీ పాలెంలో పెన్షన్లు పంపిణీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయిన ముక్కుల ఎస్సీ పాలెంలో మంగళవారం అధికారులు, తెదేపా నాయకులు దర్శనం యేసేబు పెన్షన్ల పంపిణీ చేశారు. ఇంత ఉదయన్నే పెన్షన్ పంపిణి చేయడం చాల సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా అధికారులు వచ్చి పంపిణి చేయడం ఆనందం కలిగిస్తుందని లబ్ధిదారులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాంసం, మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు: సీఐ సురేష్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పరిసర ప్రాంతాలలో బుధ వారం మాంసం, అక్రమ మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్ మంగళవారం ప్రజలను హెచ్చరిం చారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గిద్దలూరు మండల పరిధిలో మాంసం, అక్రమ మద్యం విక్రయా లపై ప్రత్యేకంగా దృష్టి సారించామని అన్నారు. నిబంధ నలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సిఐ కె.సురేష్ తెలిపారు.

## అపవిత్రతకు ప్రాయశ్చిత్త దీక్ష



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బేస్తవారపేట గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహరావు ఆధ్వర్యంలో తిరుమల లడ్డు అపవిత్రతకు ప్రాయశ్చిత్త దీక్ష గురించి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఓం నమో నారాయణాయ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముంతల మధు సుధనరెడ్డి, తాడిసెట్టి ప్రసాద్, చెట్టిచర్ల గ్రామ అధ్యక్షుడు మాచర్ల విశ్వనాథ్ రెడ్డి, మండల నాయకులు బండ్లమూడి బాలీశ్వరావు, ఆకుల రమేశ్, దగ్గుపాటి భూపాల్, సంకుల వెంకటేశ్వర్లు, నాగేంద్ర, బీజేపీ నాయకులు నాగమల్లి సుధాకర్, ఉదయగిరి మల్లిఖార్జున, సందు నారాయణ కార్యకర్తలు, భజన బృందం పాల్గొన్నారు.

## చెకుముకిలో కె.వి.నరసయ్య లక్ష్మమ్మ హైస్కూలు విద్యార్థులు విజేతలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మంగళవారం సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షల్లో మండలంలోని శీలంవారి పల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి మండలస్థాయి విజేతలుగా రాణించారు. ఈ సందర్భంగా స్థానిక జడ్పిహైస్కూలు హెచ్‌యం షేక్ ఖాదరున్నిసాబేగం పరీక్ష పేపరు విడుదల చేయగా పాఠశాలకు చెందిన షేక్ హామీదా, గుర్రం సుప్రజ, మేకల మనోహర్ టీమ్ విజేతలుగా నిలివగా ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, జె.ప్రసాదరావులు విజేతలకు హ్యూమన్ రైట్స్ ప్రతినిధి డాక్టర్ షేక్ గౌస్ బాషా సమకూర్చిన బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు, మండలంలోని అన్ని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా విజేతలుగా రాణించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# బాపట్లలో మహాత్ముడి అడుగుజాడలు

**..నా విశ్వాసానికి మొదటి నిబంధన అహింస. అలానే నా ప్రధాన సిద్ధాంతాలకు సంబంధించి ఆఖరి నిబంధన కూడా అహింసే అన్నారు మహాత్మా గాంధీ. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసా ఆయుధంతో గడగడలాడించిన యోధుడు మహాత్ముడు. బాపట్ల ప్రాంతంలో మహాత్ముని అడుగుజాడలు ఎన్నో ఉన్నాయి. ఈ నెల 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా నేటి దిన పత్రిక సూర్య అందిస్తున్న ప్రత్యేక వార్తా కథనం ...**



- బాపట్లలో మహాత్ముడి అడుగుజాడలు..
- నాలుగు సార్లు బాపట్ల ప్రాంతానికి విచ్చేసిన మహాత్ముడు
- మంతెనవారిపాలెంలో ఒకరోజు విడిచి చేసిన మహాత్మా గాంధీ
- నేడు గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక వార్తా కథనం

బాపట్ల, మేజర్‌న్యూస్

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింసా ఆయుధంతో గడగడలాడించిన యోధుడు మహాత్ముడు. సత్యాన్ని నమ్మి ఆచరించిన మహానుభావుడు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ. నేటి తరానికి ఆయన స్ఫూర్తి ప్రదాత. సమున్నత వ్యక్తిత్వానికి ప్రతీక.. ఆయన అడుగు జాడలు బాపట్ల పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఉన్నాయి. నాటి సంఘటనలను స్మరించు కోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇందులో ప్రధానంగా చెప్పుకోవాలంటే గాంధీజీ నడయాడిన కావూరు విన యాశ్రమం చరిత్రపుటల్లో అద్భుతమైన కీర్తి గడించింది. స్వాతంత్రోద్యమ సమరంలో మహాత్ముడు దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ఆయన చేస్తున్న ఉపన్యాసాలకు ఆకర్షితుడైన స్వామి సీతారాం స్వాతంత్ర్య ఉద్యమంలో పాలు పంచుకొని ఈ ప్రాంతంలోని ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారు. కావూరు గ్రామానికి చెందిన తుమ్మల బసవయ్య దుర్గాంబ దంపతులు సీతారాం పిలుపు మేరకు తమ యావదాస్తిని ఆశ్రమానికి అప్ప గించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా పర్యటిస్తూ 1933 లో ఈ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ క్రమంలో కావూరు లో 62.50 ఎకరాల్లో 1933 డిసెంబర్ 23న వినయాశ్రమాన్ని గాంధీజీ ప్రారంభించారు. రెండు రోజులపాటు ఆశ్రమంలో గడిపారు. అప్పటినుంచి ఆ ప్రాంతం గాంధీజీ కుటీరంగా విరాజిల్లుతుంది. వినయాశ్రమంలో బాపూజీ అప్పట్లో . ఈ ఆశ్రమం స్థాపించినప్పుడు ప్రత్యేకంగా వినయాశ్రమానికి శాసనాలు చేశారు. ఈ ఆశ్రమానికి సంబంధించిన పది ఎకరాల్లో బాలికల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆశ్రమ ప్రాంగణంలో ఆయుర్వేద ఔషధాల తయారీ కేంద్రాన్ని నిర్మించారు. 1992లో ఈ ఆశ్రమ ఎన్జీవో ట్రస్ట్ కు కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి అనుమతులు అందాయి. ఈ నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రం నికి 30 ఎకరాలు ఏర్పాటుచేసి ఆధునిక వ్యవసాయ పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండేవారు. విత్తన తయారీ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. పట్టు పరిశ్రమ, వానపాముల పరిశ్రమ కేంద్రంలో ఏర్పాటు చేయడంతో ఆశ్రమంలోని ఎన్జీరంగా కృషి విజ్ఞాన కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు వచ్చింది. అయితే పాలకవర్గ విభేదాల కారణంగా 2009 నుంచి ఎలాంటి కార్యకలాపాలు జరగకపోవడంతో ఆశ్రమ ప్రాంగణమంతా పిచ్చి మొక్కలు ,ముళ్ళ పొదలతో అడవిని తలపిస్తోంది. ఒకప్పుడు జాతీయ స్థాయిలో స్వాతంత్ర్య ఉద్యమానికి వేదికగా నిలిచిన కావూరు వినయాశ్రమం నేడు కళావిహీనంగా తయారైంది. అసలు రూపురేఖలు లేకుండా పోయింది.ఇక ఈ జిల్లాలోని మంతెనవారిపాలెం స్వాతంత్ర ఉద్యమంలో మహత్తరమైన పాత్రను పోషించింది. ఈ గ్రామానికి గాంధీ విచ్చేసి విరాళాలు సేకరించారు. ఈ గ్రామంలో ఒక రోజు బస చేసి గ్రామస్తులతో మాటామంతి జరిపారు. ఇది ఒక తియ్యటి అనుభూతి గా ఈ గ్రామ వాసులు పేర్కొంటారు. ఈ గ్రామం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్రను పోషించింది. ఇక్కడ రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేశారు ఆ పాఠశాలను గాంధీజీ సందర్శించారు. ప్రతియేటా స్వాతంత్ర్య దినోత్సవం రోజున మహాత్ముడు విడిది చేసిన కను మూరి వెంకట రాజు గృహాన్ని పలువురు సందర్శి స్తుంటారు. అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గాంధీజీని స్మరించుకుంటూ ఉంటారు.

## చెట్టుకు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పాత చీరాలలో మరక ఏసమ్మ అనే యువకుడు మంగళవారం జీడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మర్రి కట్టవ గ్రామం నరాల పాలెం పంచాయతీ కర్లపాలెం మండలానికి చెందిన యువకుడిగా గుర్తించారు.ఇతను వయస్సు 50 సంవత్సరాలు ఉంటాయి. ఇతను చీరాల నియోజకవర్గం గవిని వారిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి నక్కల వెంకట్రావు వద్ద సుమారు నాలుగు నెలల నుండి 150 గొర్రెల దగ్గర జీతానికి కాపలాగా పనిచేస్తున్నాడు. చీరాల మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వారి పొలంలో సుమారు 20 రోజుల నుండి గొర్రెల కాసుకుంటున్నాడు. మంగళవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో



కొత్తపాలెంలోని యానాది కాలనీ వద్ద జీడి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. ఇతను మృతిపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీరాల ఒకటో పట్టణ పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేశారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలో నిత్యం పలు అవసరాల నిమిత్తం ద్విచక్ర వాహనాలపై మండల కేంద్రానికి వచ్చే వాహన చోటుకులు రాకపోకలు అంతరాయం కలిగిస్తున్న వారిపై స్థానిక ఎస్సై శివబసవరాజ్. ద్విచక్ర వాహన సదకులపై దిచక్రవాహన సదకులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతూ వాహన చోదకులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మద్యం సేవించిన హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనానికి సంబంధించిన కాగితాలు లేకున్నా కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరిస్తే ఎలాంటి ప్రమాదం అపాయలు దొరకకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈయన వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, వేణు, హోంగార్డు బద్దే నాయక్ ఉన్నారు.

## మామిడి తోటల పునరుద్ధరణపై శిక్షణ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మామిడి సాగు చేసిన రైతులకు మామిడి తోటల పునరుద్ధరణ పై ఉజ్వల శాఖ ద్వారా దొరిమల మండలం దుర్మల గ్రామంలో మామిడి సాగు చేసే రైతులకు మామిడి తోటల పునరుద్దానపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించినట్లు ఉజ్వల పరిశోధన కేంద్రం సీనియర్ సైన్స్ లిస్ట్ డాక్టర్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్దేశించిన మాట్లాడుతూ మామిడి తోటలో చేపట్టవలసిన కొమ్మ కత్తిరింపులు, 20 సంవత్సరాల కన్నా పైబడిన మామిడి తోటలో చేయవలసిన పునరుద్ధరణ చర్యలు వీటిపై రైతులకు అవగాహన కల్పించారు. పనికిరాని బొమ్మలు ఎండుకొమ్మలు కత్తిరించి సూర్య రశ్మి అందే విధముగా



గొడుగు ఆకారంలో చెట్టుని వేయడం వల్ల గాలి చక్కగా నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అధిక దిగుబడులకు కోసం చెట్టు పొదలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## ఎంపీటీసీల సంఘం అధ్యక్షులుగా ఆకుపాటి నియామకం



పామూరు, మేజర్‌న్యూస్: ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకులు పట్టణ రెండవ పాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ నియమితులయ్యారు. మంగళవారం ఒంగోలులో స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో నేషనల్ లోకల్ గవర్నమె ంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి.వీరభద్రాచారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆకుపాటి వెంకటేష్‌ను ఎంపిక చేశారు. పలువురు ఎంపీటీసీలు శాలువాలతో ఘనం గా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతను శాయశక్తులా ఎంపీటీసీల ప్రయోజనాలు కోసం కాపాడుతానన్నారు.

## ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయంతో పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చని మండల వ్యవసాయా ధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని లక్కవరం, దోసకాయలపాడు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ కంది పంటలో నల్లి నివారణకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట శివలక్ష్మి, వీఏఏలు భార్గవి, వీరాంజనేయులు, వెటర్నారీ అసిస్టెంట్లు మనీషా, అంకయ్య, మైక్రోఇరిగేషన్ అధికారి అమృత, సర్వేయరు ప్రసన్నబాబు, రైతులు సత్యం తదితరులు పాల్గొన్నారు.